నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

12.10.2025

## ఆదివారం అనుబంధం





భారత్-పాక్ మధ్య

# యుద్ధం తప్పదా?

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
12.10.2025

## ఆదివారం అనుబంధం

## చైర్మన్‌తో ముఖాముఖి



**నూకారపు సూర్య ప్రకాశరావు**
**చైర్మన్, సూర్య తెలుగుదినపత్రిక**

**ఇప్పటికే దేశ వ్యాప్తంగా వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లు పట్టాలపై విజయవంతంగా, వేగంగా పరుగులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆధునీకరించబడిన వందే భారత్ స్లీపర్ ట్రైన్స్ కూడా సిద్ధమవుతున్నాయి. త్వరలో అనేక స్లీపర్ ట్రైన్స్ ఒకేసారి పట్టాలపై పరుగులు పెట్టనున్నాయని తెలుస్తోంది. ఈ విషయంపై మీకు తెలిసిన విషయాలను మాతో పంచుకోండి. పండూరు రాజేశ్వరరావు, విశాఖపట్నం**

అవును రాజేశ్వర్ గారూ... మీరు విన్నది వాస్తవ విషయమే... . దేశంలో సుమారు 200 వందే భారత్ స్లీపర్ రైళ్లను భారతీయ రైల్వే యోచిస్తోంది. ఇందులో ఎక్కువ వందే భారత్ రైళ్లు మధ్యప్రదేశ్లోని ప్రధాన మార్గాల్లో నడవనున్నాయి. ప్రస్తుతం 10 వందే భారత్ స్లీపర్ రైళ్ల ఉత్పత్తి పనులు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా.. మధ్యప్రదేశ్లో వందే భారత్ స్లీపర్ ట్రైన్ ఫీల్డ్ ట్రయల్ రన్ నిర్వహించారు. దీన్ని యుపి నుంచి ఎంపి వరకు రెండు రోజుల పాటు నడిపారు. దీన్ని మధ్యప్రదేశ్లోని కజురహో నుంచి ఉత్తరప్రదేశ్లోని మహోబా రైల్వేస్టేషన్ వరకు నడిపారు.ఝాన్సీ రైల్వే బోర్డ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ మనోజ్కుమార్ సింగ్ తెలిపిన వివరాల మేరకు.. ఈ వందే భారత్ స్లీపర్ ట్రైన్ గత శుక్రవారం మహోబాకు చేరుకుంది. మొదటి ఫీల్డ్ ట్రయల్ రన్లో భాగంగా రైలు వేగం నుంచి మెకానికల్, టెక్నికల్ అంశాలన్నింటినీ పూర్తిగా పరిశీలించారు. అంతేకాదు ఈ ట్రైన్లో "కవచ్ రక్షణ వ్యవస్థ" కూడా పరీక్షించబడింది. ఈ స్లీపర్ వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలులో ఎస్ఆర్డిఓ తో పాటు, రైల్వే, టెక్నికల్ టీమ్, ఐసిఎఫ్ చెన్నై టీమ్ కూడా రైలులో ఉన్నారు. ఆపై శనివారం రోజున నిర్వహించిన ట్రయల్ రన్లో వందే భారత్ను 115 కిలోమీటర్ల వేగంతో నడిపినట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. అయితే ఆదివారం రోజున దీని వేగాన్ని మరింత పెంచారు. ఈ స్లీపర్ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును 130 కిలోమీటర్ల వేగంతో నడిపారు. మహోబా నుంచి కజురహో వరకు విజయవంతంగా ట్రయల్ రన్ ముగిసింది. అయితే భారతీయ రైల్వే ఢిల్లీ-ముంబై మధ్య తొలి వందే భారత్ స్లీపర్ రైలును నడిపేందుకు ప్లాన్ చేస్తోంది. దీనికి కారణం ఏంటంటే ఈ మార్గంలో నిత్యం చాలా రద్దీగా ఉంటుంది. ఈ రెండు నగరాల్లో ప్రయాణికుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి డిమాండ్ కూడా అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఇప్పటివరకు అందిన సమాచారం మేరకు, వందే భారత్ స్లీపర్ ట్రైన్లో మొత్తం 16 కోచ్లు ఉంటాయి. వీటిలో 10 బోగీలు థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ 4 కోచ్లు, ఫస్ట్ ఏసీకి ఒక కోచ్ కేటాయించనున్నారు. వీటితో పాటు 2 సీటింగ్ కమ్ లగేజ్ కోచెస్ కూడా ఉంటాయి. ఈ వందే భారత్ స్లీపర్ రైలు తొలి దశలో గంటలకు 130 కిలోమీటర్ల వేగంతో పట్టాలపై పరుగులు పెట్టనుంది. అనంతరం క్రమం ఈ రైలు వేగాన్ని పెంచేలా ప్లాన్ చేస్తున్నట్లు నివేదికల ద్వారా తెలుస్తోంది. ఈ రైలు గరిష్ట వేగం 160 నుంచి 220 కిలోమీటర్ల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు.వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలపై పరుగులు పెట్టకముందే బుల్లెట్ రైలు గురించి ఓ అప్డేట్ వచ్చింది. ఈ ప్రాజెక్టు కూడా ఢిల్లీ-ముంబై నుంచే ప్రారంభం కానున్నట్లు సమాచారం. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా ఇప్పటికే స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం దాదాపు పూర్తయ్యింది. గుజరాత్ రాష్ట్రంలోని వడోదర సమీపంలో ఢిల్లీ-ముంబై జాతీయ ఎక్స్ ప్రెస్ హైవేపై ఈ వంతెనను నిర్మించారు.

**మే 2న రాష్ట్ర రాజధాని అమరావతిలో పునర్నిర్మాణ పనుల్ని ప్రారంభించనున్నారని పత్రికలలో చూసాను. ఇప్పుడు మరోమారు ఎందుకు?**

**గంటా జయదేవ్ విజయవాడ**

అవును జయదేవ్గారూ ప్రధాని పర్యటన తో మరోమారు ఎవరు అధికారంలోకి వచ్చినా అమరావతిని కించత్ కూడా కదిపే వీలుకాకుండా ఉండేందుకే ఈ పునరంకిత సభ. ఈ సభకు దాదాపు 5 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నారు. ప్రధాని మోదీ మే 2న మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. ఈ మేరకు ప్రధాని మోదీ అమరావతి పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ను కూడా విడుదల చేశారు. ప్రధాని మోదీ 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం ఎయిర్పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్లో మధ్యాహ్నం 3.30 గంటలకు అమరావతిలోని హెలిప్యాడ్కి చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రధాన వేదిక వరకు 1.1 కి.మీ. మేర రోడ్డు షోలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారు.. ఈ రోడ్డు షో 15 నిమిషాలపాటు ఉంటుంది. అనంతరం 3.45 గంటల నుంచి 4 గంటల వరకు అమరావతి పెవిలియన్ను సందర్శిస్తారు. ఆ తర్వాత సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సభ నిర్వహిస్తారు. అనంతరం అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం సభలో ప్రసంగిస్తారు. ఆ సభను ముగించుకుని సాయంత్రం 5.10 గంటలకు హెలికాప్టర్లో బయల్దేరి గన్నవరం విమానాశ్రయానికి వెళతారు. గన్నవరం నుంచి బయల్దేరి 5.20కి బయల్దేరి ఢిల్లీ వెళతారు. ప్రధాని సభ కోసం మూడు వేదికలు సిద్ధం చేస్తున్నారు అధికారులు. ప్రధాన వేదికపై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా మొత్తం 20 మంది ఆసీనులవుతారు. మిగతా వీవీఐపీల కోసం మరో వేదిక ఏర్పాటు చేసి దానిపై 100 మంది ఉంటారు. ప్రధాని సభకు రాష్ట్రం నలుమూలల నుంచి దాదాపు 5 లక్షల మంది ప్రజలు వస్తారని అంచనా వేస్తున్నారు. ప్రజల రాకపోకల కోసం 8 రోడ్లను, 11 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు సభకు రావడానికి వీలుగా ఈ-11, ఈ-13, ఈ-15 రోడ్లతో పాటు సీడ్ యాక్సెస్ రోడ్డు నుంచి రాకపోకలు సాగిస్తారు. ఈ రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని సిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. మంగళగిరి నుంచి రెండు రోడ్లు, తాడేపల్లి నుంచి ఒకటి, వెస్ట్ బైపాస్ నుంచి ఒకటి, ప్రకాశం బ్యారేజి నుంచి రెండు, తాడికొండ నుంచి ఒకటి, హరిశ్చంద్రాపురం నుంచి ఒక రోడ్డు ద్వారా సభా వేదికకు చేరుకోవచ్చని తెలిపారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మొత్తం మీద ప్రధాని పర్యటన కోసం అమరావతి ప్రాంతంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

## లెజెండ్

# మనం మరచిన జానపద నటుడు కాంతారావు



తెలంగాణా ప్రాంతానికి చెందిన హీరో తాడేపల్లి లక్ష్మీ కాంతారావు (టి.ఎల్.కాంతారావు). జానపద చిత్రాల్లో తిరుగులేని నాయకుడుగా నటించి, కత్తి కాంతారావు గా సినీ ప్రేక్షకుల నీరాజనాలు అందుకున్న హీరో ఈయన. ఎంతో ఎత్తుకు ఎదిగి, విధి వక్రించి అధ:పాతాళానికి పడిపోయిన నటుడు ఈయన. ఈయన చరిత్రను తరచి చూస్తే ఎంతో జాలి కలుగుతుంది. విధికి ఇంత పగనా! అనిపిస్తుంది. రాజ వైభోగంగా జీవించిన ఈయన జీవితం, అంత్య దశలో ఎంతో దీనంగా గడిచింది. ఆయనకు ముందు జాగ్రత్త కనుక ఉండి ఉంటే ఈ రోజు ఆయన సంతతి దిక్కులేని స్థితికి వచ్చి వుండేది కాదు.

సూర్యాపేట జిల్లా కోదాడకు సమీపంలోని గుడిబండకు చెందిన కాంతారావు జీవితం అందరికీ ఒక హెచ్చరిక వంటిది. స్వగ్రామంలో గ్రామాధికారిగా పనిచేసిన కాంతారావు కు వారసత్వంగా 600 ఎకరాలు భూమి లభించింది. ఈ రోజు కెనాల్ నీటి సౌకర్యం కలిగి, అత్యంత డిమాండ్ కలిగిన కోదాడ ప్రాంతంలో ఆ భూమికి కొన్ని వందల కోట్ల రూపాయల ధర పలుకుతుంది. అయితే దానధర్మాలకు, విలాసాలకు ఆ భూమి హారతి కర్పూరంలా కరిగి పోయింది. ఇంకనూ మిగిలిన 60 ఎకరాలను ఆ తర్వాత సినిమా నిర్మాణంలో చేతులు కాల్చుకున్న ఉదంతంలో కోల్పోవలసి వచ్చింది.

ఆ రోజుల్లో సినిమా రంగంలో కాంతారావు అంటే ఒక చరిత్ర. చలన చిత్రాల్లో ఒక ఉత్తుంగ తరంగం. జానపద వీరుడిగా ఆయన ' హవా ' ఎన్నో సంవత్సరాలు వెలిగింది.

ఎన్. టి.రామారావు, అక్కినేని నాగేశ్వరరావు చలన చిత్ర రంగానికి రెండు కళ్ళయితే, కాంతారావు నొసటి తిలకంగా ఆనాటి ప్రముఖ దర్శకుడు దాసరి నారాయణరావు పేర్కొన్నారు. 1950 సం.లో హీరోగా ' నిర్దోషి ' చిత్రం ద్వారా పరిచయం అయిన కాంతారావు పలు చిత్రాల్లో సహాయక ప్రముఖ పాత్రలు ధరిస్తూనే, తనకంటూ ఒక ఇమేజ్ ను సంతరింప చేసిన సుమారు 60 జానపద చిత్రాల్లో హీరోగా వెలుగొందారు. కాంతారావు సుమారుగా 400 చిత్రాల్లో నటించినా, వినోదాలు వెదజల్లిన చిత్రాల సంఖ్యకు కొదవ లేదు.

రోజుకు మూడు షిఫ్టుల పని, మద్రాసు రాఘవాచారి రోడ్ లో మూడంతస్తుల భవనం, మూడు కార్లు, అందులో ఒకటి ఫియట్ కారు, ఇంటినిండా పనివారు, ఇలా ఎంతో వైభవోపేతంగా సాగింది కాంతారావు జీవితం. తిరుపతికి వచ్చిన యాత్రికులు ఎన్. టి.రామారావు దర్శనం చేసుకుని, కాంతారావు ఇంటినీ కూడా సందర్శించే వారు. ఎంతో అబ్బురం కలిగేది ప్రజలకు, ఆయన ఇంటిని చూసిన తర్వాత. అంత అద్భుతమయిన బంగళా కాంతారావుది.

ఇంత గొప్పగా బ్రతికిన కాంతారావు చివరి దశలో అతి చిన్న పాత్రల కోసం వెతుక్కోవాల్సి రావడం ప్రారబ్ధం. హైదరాబాద్ లో ఒక ఫ్లాట్ లో కిరాయికి బ్రతక వలసిన దుస్థితి ఆయనకు కలగటం బాధాకరం. ఇందుకు కారణం ఆయన స్వయంకృతాపరాధం అని చెప్పాలి. కాంతారావు, తన ప్రభ వెలుగుతున్న దశలోనే, స్వంత చిత్ర నిర్మాణంలోకి ప్రవేశించడం ఆయన చేసిన అతి పెద్ద పొరపాటు. 1969 సం.లో ' సప్త స్వరాలు ' , ' గండర గండడు ' , 1971 సం.లో ' ప్రేమజీవులు ', 1974 సం.లో ' గుండెలు తీసిన మొనగాడు ', 1989 సం.లో ' స్వాతి చినుకులు ', ఇత్యాది సినిమాలు నిర్మించారు. ఈ చిత్రాలు అన్నీ పరాజయం చెందాయి. అందువలన ఆర్థికంగా దివాళా తీసిన కాంతారావు ఉన్న పెద్ద బంగళాను, మిగిలిన 60 ఎకరాలను అమ్ముకుని, కట్టుబట్టలతో 1990 సం.లో హైదరాబాద్ వచ్చారు.

చివరిలో, ' డబ్బుంటేనే సమాజంలో విలువ ' అని కన్న కొడుకు వద్ద పశ్చాతాపం చెందినా..కుటుంబాన్ని నడి బజారులో నిలబెట్టిన పరిస్థితి. కాతారావు నలుగురు కొడుకులు, ఒక కూతురు..ఎవరూ అంతగా అభివృద్ధిలోకి రాకపోవడం ఒక విషాదం. తుది దశలో క్యాన్సర్ తో బాధపడుతూ, అతి దీన స్థితిలో కన్ను మూశారు కాంతారావు. అలా, 16, నవంబర్, 1923 న జన్మించిన కాంతారావు జీవితం 22, మార్చి, 2009 న ముగిసింది. 85 సం.ల కాంతారావు జీవితం అందరికీ హెచ్చరికనే! హెచ్.ఎం.రెడ్డి గారి ' నిర్దోషి ' లో హీరోగా ప్రవేశించిన ఆయన నట జీవితం బాలకృష్ణ ' పాండురంగ మహాత్మ్యం ' లో ఒక చిన్న పాత్ర ద్వారా ముగిసింది. నట ప్రపూర్ణ కాంతారావు శత జయంతి సంవత్సర సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన గౌరవార్థం ఆయన జన్మ దినమైన నవంబర్, 16 సందర్భంగా 2022 సం.లో రవీంద్ర భారతిలో తెలంగాణా ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ చిత్ర అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కాంతారావు శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఇది ముదావహం.

తెలంగాణా ప్రాంతానికి చెందిన కాంతారావు ను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం గౌరవించ వలసిన అవసరం ఉంది. కళాకారులను సత్కరించడం లో తెలంగాణా ప్రభుత్వ చిత్త శుద్ధిని శంకించలేము. కాంతారావు చివరి కోరిక స్వంత ఇల్లు నిర్మించుకోవాలనేది. కాంతారావు పూర్వపు రోజుల్లో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తి కూడా. ఆయనకు ఎన్ టి ఆర్ జాతీయ అవార్డ్ ( కొన్ని రాజకీయాల వలన ఇది ఆయనకు అందలేదు ) ను ఆయన కుటుంబ సభ్యులకు అందజేస్తే ఆయనను గౌరవించి నట్లు అవుతుంది.

అలాగే, ఎంతో ప్రభతో వెలిగి, ఎంతో దీన స్థితిలో అంత్యదశ గడిపిన కాంతారావు గారి స్మారక చిహ్నం హైదరాబాద్ నగరం లో నిర్మించ వలసిన అవసరం వుంది. అలాగే, ఆయన పేరు సినిమా రంగంలో ఏ విభాగానికి అయినా పెట్ట వలసిన ఆవశ్యకత కూడా ఉంది. అతి ముఖ్యంగా, కాంతారావు స్వగ్రామానికి దగ్గరలో వున్న పట్టణం ' కోదాడ ' లో కాంతారావు విగ్రహాన్ని నెలకొల్పాలి. ఇటువంటి సత్కార్యాలు కష్టమేమీ కాదు. తెలంగాణా ప్రాంతానికి చెందిన ఒక సుప్రసిద్ధ కళాకారుడు, ఈ నాటికీ ఆయన నటించిన జానపద చిత్రాల ద్వారా సజీవంగా వున్న కాంతారావు ను గౌరవించడం మన సమాజం యొక్క భాద్యతగా భావించాలి.

–

**పంతంగి శ్రీనివాస రావు,**
**9182203351.**

ఆదివారం అనుబంధం

సూర్య
www.suryaa.com

12.10.2025

పాఠకుల లేఖలు




## ముఖచిత్ర కథనం

మారుమూల ప్రాంతమైన మన్నెంజిల్లా పాలకొండలో వేంచేసిన శ్రీశ్రీశ్రీ కోటదుర్గమ్మ వారి దసరా ఉత్సవాల వివరాలను పాలకొండ సంస్థానం చరిత్రను. కోటలో అమ్మవారి పూజా వైభవాన్ని, జమిందారీ వ్యవస్థ పతనాన్ని కళ్లకు కట్టినట్టు వివరిస్తూ సాగిన వ్యాసం ముఖచిత్ర కథనంగా రావటం ఆనందంగా ఉంది. ప్రచురించినందుకు ధన్యవాదాలు, రచయితకు, ప్రచురణ కర్తలకు కృతజ్ఞతలు అనేక అంశాలను, మాకు తెలియని వాటిని విపులంగా, వివరంగా వివరిస్తూ ంయాజమాన్యానికి ధన్యవాదాలు. సందర్భానుసారంగా మీ కథనాలు బాగున్నాయి. ఇదే పంథా కొనసాగించండి.

**మండపాక శ్రీధర్, పాలకొండ**

**ముప్పాళ వెంటకట రమణ, శ్రీకాకుళ-కస్తూరి శివరావు, విజయవాడ**

**-చినవీరభద్రుడు కణపాక, హైదరాబాద్**

## సినిమా రివ్యూలు

వారం వారం విడుదలవుతున్న సినిమాలపై మీ విశ్లేషణ బాగుంది. ధన్యవాదాలు. ఓటిటి సినిమాలపై కూడా విశ్లేషణ చేయటం హర్షణీయం.

**- ఎలకల రవికుమార్, విశాఖపట్నం**

**- లింగమనేని రాజేష్, అనపర్లి**

**-వాడపల్లి గణేష్ కుమార్ హైదరాబాద్**

## బుడత బాగున్నాడు

చిన్నారి ప్రపంచంలా ప్రచురిత మవుతున్న బుడత పేజీలో చిన్నారులకు వుపయుక్తంగా రచయితలు రాస్తున్న కథలు బాగున్నాయి. అలాగే పజిల్స్ విజ్ఞాన వంతంగా ఉన్నాయి. తెలుగువారి శతకాలు, పద్యాలు అప్పుడప్పుడు మిస్ అవుతున్నాం. తప్పక ప్రచురించండి

**-కోరుట్ల రమాదేవి, తెనాలి**

**-మక్కామల పద్మావతి, హైదరాబాద్**

సాహిత్యం

## మాటే శాసనం



ఏరు దాటాక
తెప్ప తగలేసినా
మూర శిఖామణి అని వొదిలేస్తారు
అనంతర తిప్పలేవో
నువ్వే మోయాల్సి వస్తోంది ..కానీ

పది మందిలో
ప్రపంచ వీక్షణమై
మాట నోరు దాటాక
వెనక్కు తీసుకోవటం ఏల
పొరపాటుకు
నువ్వు నాలుక కరుచు కున్నా
జరిగిన నష్టాన్ని పూడ్చలేవు

అదుపు తప్పిన ప్రయాణం
అతి వేగం
ప్రమాదానికి సంకేతం
వివేకం కోల్పోయిన మెదడు
విచక్షణ కోల్పోయిన వాక్కు
నిన్నుజి

దిగంబరంగా నిలబెడతాయి
నువ్వు భద్రంగా కప్పుకున్న
ఆచ్చాదన
పెలుసులు పెలుసులుగా రాలిపోతోంది
కాలు జారినా
నోరు జారినా..మానం అభిమానం
ఛిద్రమైన చిత్రమే

మాటంటే...
నిన్ను నిలబెట్టే వెన్నుదన్ను
మాటంటే...
నిన్ను నఖ శిఖం చూపించే అద్దం
మాటంటే...
నీకు నీవే రాసుకున్న శాసనం...!

**-డా.కటుకోర్ఝ్వల రమేష్**
**సెల్:9949083327**

# విషపూరితమవుతున్న మధుర ఫలాలు

ఢమన రోజువారీ జీవితంలో పండ్లు ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమైనవి. ఇవి సహజంగా కాకుండా, రసాయనాలతో వేగంగా పండించినప్పుడు, మన ఆరోగ్యానికి శత్రువులుగా మారుతాయి. అందులో ముఖ్యంగా కాల్షియం కార్బైడ్ ఒకటి. భారతదేశంలో కృత్రిమంగా పండించే పండ్ల ప్రమాద స్థాయిలో విషక్కకుతున్నాయి. పండ్లు ప్రకృతి ప్రసాదించిన బహుమతి పోషకమైన అలాగే తేలికగా జీర్ణం అయి , రిఫ్రెష్ చేసేవి. ఒకప్పుడు రైతు వ్యాపారస్తులు సహజంగా పండించే పండ్లు అమ్మేవారు. ఇప్పుడు వ్యాపార దృక్పథం మారింది ఎవరేమైతే మాకేమి మా సరకు అమ్ముడు పోవాలి. పండ్ల తోటల్లో డ్రమ్ముల కొద్దీ కార్బైడ్ లేదా పౌడర్లు ఉంటున్నాయి. రోజు వేల టన్నుల కొద్దీ పండ్లు కార్బైడ్ లో లేదా మగాడనికి వాడే రసాయనాలలో అద్ది మార్కెట్ కు తరలిస్తున్న పట్టించుకునే వాడు లేడు. ఇప్పుడు ప్రజారోగ్యం పట్ల పెరుగుతున్న ఆందోళనగా మారింది. మార్కెట్లలో, పండ్ల రూపాన్ని మెరుగుపరచడానికి, త్వరగా పండించడానికి రసాయన చికిత్సలకు గురవుతున్నారు , ఈ పద్ధతి వినియోగదారులకు తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. ఈ పద్ధతులు భారతీయ చట్టం ప్రకారం నిషేధించబడినప్పటికీ, కాల్షియం కార్బైడ్‌ని ఉపయోగించి కృత్రిమంగా పండించడం సాధారణమైంది. పండించడం అనేది పండ్లను తినదగినదిగా, రుచికరంగా, రుచి మరియు పోషకాలతో సమృద్ధిగా చేసే సహజ శారీరక ప్రక్రియ. సహజంగా పండిన పండ్లు జీవరసాయన మార్పుల శ్రేణికి లోనవుతాయి - కణజాలాలను మృదువుగా చేయడం, రంగులో మార్పు, పులుపు తగ్గుదల, మంచి వాసన, తీపి అభివృద్ధి. ఈ ప్రక్రియ సహజ మొక్కల హార్మోన్ అయిన ఇథిలీన్ వాయువు ద్వారా నడపబడుతుంది. అయి-ంతే, ఈ ప్రక్రియను వేగవంతం చేయడానికి, మార్కెటింగ్ కోసం పండ్ల దృశ్య ఆకర్షణను మెరుగుపరచడానికి, వ్యాపారులు తరచుగా కృత్రిమంగా పండించే పద్ధతులను ఆశ్రయిస్తారు.

కృత్రిమంగా పండించడంలో సాధారణంగా సహజ పండించే ప్రక్రియను అనుకరించడానికి ఎసిటిలీన్ లేదా ఇథిలీన్ వంటి హైడ్రోకార్బన్‌లను ఉపయోగించడం ఉంటుంది. ఇది పండ్లకు ఆకర్షణీయమైన రంగును ఇచ్చినప్పటికీ, వాటి అంతర్గత నాణ్యత, రుచిని దెబ్బతీస్తుంది. అత్యంత సాధారణమైన, ప్రమాదకరమైన పద్ధతి కాల్షియం కార్బైడ్ ను ఉపయోగించడం. పండ్ల మార్కెట్లలో “మసాలా” అని కూడా పిలువబడే చౌకైన పారిశ్రామిక రసాయనం. ఆహార కల్తీ నివారణ నియమాలు, 1955, ఆహార భద్రత మరియు ప్రమాణాలు నిబంధనలు, 2011 కింద నిషేధించబడినప్పటికీ, కాల్షియం కార్బైడ్ దాని సులభమైన లభ్యత, తక్కువ ధర కారణంగా విస్తృతంగా ఉపయోగించబడుతోంది. ప్రతి మార్కెట్ యార్డ్ మొదలుకొని సాధారణ తోపుడు బండి వర్తకుడి దగ్గర లభిస్తున్నాయి. కాల్షియం కార్బైడ్ నీటితో చర్య జరిపినప్పుడు, అది ఎసిటిలీన్ వాయువును ఉత్పత్తి చేస్తుంది, ఇది ఇథిలీన్‌కు అనలాగ్‌గా పనిచేస్తుంది, ఇది అకాల పక్వానికి కారణవ-ంవుతుంది. అయితే, ఎసిటిలీన్ చాలా తక్కువ ప్రభావవంతంగా ఉంటుంది మరియు చాలా ప్రమాదకరమైనది. ఈ ప్రయోజనం కోసం ఉపయోగించే కాల్షియం కార్బైడ్ తరచుగా ఆర్సెనిక్, ఫాస్పరస్ హైడ్రైడ్ యొక్క జాడలను కలిగి ఉంటుంది, రెండూ అత్యంత విషపూరిత పదార్థాలు. ఈ రసాయనం క్యాన్సర్ కారక లక్షణాలను కలిగి ఉంటుంది. కాల్షియం కార్బైడ్‌తో పండిన పండ్లు బాహ్యంగా ఆకర్షణీయంగా కనిపించవచ్చు కానీ రుచి ఆకృతిలో తక్కువగా ఉంటాయి. అవి అతిగా మృదువుగా మారతాయి, లోపల అసమానంగా పండుతాయి, నిల్వ కాలం గణనీయంగా తగ్గుతుంది. వినియోగదారులు తరచుగా ఏకరీతి రంగు ద్వారా మోసపోతారు, పండ్ల లోపలి భాగం పచ్చిగా లేదా పండని విధంగా ఉండవచ్చు. మామిడి, అరటిపండ్లు, బొప్పాయి, సపోటా, ఖర్జూరం, టమోటాలు ఎక్కువగా ప్రభావితమయ్యే పండ్లలో ఉన్నాయి. కార్బైడ్-పండిన పండ్లను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రభావాలు తీవ్రంగా ఉంటాయి. ఆర్సెనిక్, ఫాస్పరస్ హైడ్రైడ్‌కు గురికావడం వల్ల వాంతులు, విరేచనాలు, ఛాతీ నొప్పి, కడుపులో మంట, కళ్ళు చర్మంలో చికాకు శ్వాసకోశ ఇబ్బంది కూడా వస్తాయి. తరచుగా తినడం వల్ల తలనొప్పి, తలతిరగడం, గందరగోళం తీవ్రమైన సందర్భాల్లో మెదడు వాపు (సెరిబ్రల్ ఎడెమా) వంటి తీవ్రమైన నాడీ సంబంధిత ప్రభావాలకు దారితీస్తుంది. ఈ రసాయనం కడుపు, ప్రేగుల శ్లేష్మ పొరను కూడా క్షీణింపజేస్తుంది, ఇది జీర్ణ రుగ్మతలు మరియు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

భయంకరమైన ప్రమాదాలను గుర్తించి, ఆహార భద్రత మరియు ప్రమాణాల చట్టం, 2006 పండ్లను పండించడానికి కార్బైడ్ వాయువును ఉపయోగించడాన్ని నిషేదించింది . ఆహార భద్రత ప్రమాణాల నిబంధనలలోని సెక్షన్ 2.3.5 ప్రకారం ఎసిటిలీన్ వాయువును ఉపయోగించి కృత్రిమంగా పండించిన ఏదైనా పండ్ల అమ్మకం లేదా బహిర్గతం



చేయడం స్పష్టంగా నిషేధించబడింది. ఉల్లంఘించిన వారికి చట్టంలోని సెక్షన్ 50 కింద ₹5 లక్షల వరకు జరిమానాలు, సెక్షన్ 59 కింద తీవ్రమైన కేసులలో జీవితాంతం జైలు శిక్ష విధించబడుతుంది,

ముప్పును అరికట్టడంలో వినియోగదారులు కూడా కీలక పాత్ర పోషించాలి. పండ్లను తినే ముందు నీటిలో బాగా కడగడం, సాధ్యమైన చోట వాటిని తొక్క చర్మం నుండి నేరుగా తినకుండా ఉండటం, ముఖ్యంగా మామిడి మరియు ఆపిల్ విషయంలో. అవగాహన కీలకం - వినియోగదారులు అనుమానాస్పద కేసులు లేదా అసురక్షిత ఆహార పద్ధతులను వారి సంబంధిత రాష్ట్రాల ఆహార భద్రతా కమిషనర్‌కు నివేదించవచ్చు. స్టాల్‌పై ప్రకాశవంతమైన, నిగనిగలాడే పండ్లు ఉత్సాహంగా అనిపించవచ్చు, కానీ అది దాగి ఉన్న ప్రమాదం కనిపించదు. కాల్షియం కార్బైడ్‌తో కృత్రిమంగా పండించడం అనేది అనైతిక వాణిజ్య పద్ధతి మాత్రమే కాదు - ఇది ప్రజారోగ్యానికి ముప్పు కలిగించే నెమ్మదిగా విషపూరితం చేస్తుంది. సురక్షితంగా, సహజంగా పండిన పండ్లను నిర్ధారించుకోవడానికి అధికారులు, వ్యాపారులు మరియు వినియోగదారుల నుండి సమిష్టి అప్రమత్తత అవసరం.

**డా. ముచ్చుకోట సురేష్ బాబు 9989988912**

సూర్య
www.suryaa.com
12.10.2025
ఆదివారం అనుబంధం

# బుడత



## బాలల కథ

## పంట బీమా ప్రతి రైతుకు రక్ష



సింగారం గ్రామంలో నర్సయ్య –లక్ష్మీ దంపతులు ఉన్నారు. వీరు వ్యవసాయం చేసి జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు.ఇద్దరు కుమార్తెలున్నారు. రెండున్నర ఎకరాల పొలం కౌలుకు తీసుకొని సాగుచేశారు. నీళ్లు సరిపడా లేక పోవడం వలన వర్షాధార పంటగా మొక్క జొన్న వేసారు. దున్నడం, కలుపు తీయడం , ఎరువులు చల్లడం చాలా ఖర్చు చేశారు. వీరి కుమారుడు రాములు 9వ తరగతి. చదువుకుంటూనే పొలం పనులకు సహకరించాడు. అడపా దడపా పడిన వర్షాలకు మొక్క జొన్న జుట్టు వేస్తుంది. కంకులు బయటకు వచ్చాయి. కానీ విత్తులు పాలతో లేతగానే ఉన్నాయి. వర్షాలు లేకపోవడంతో అనావృష్టితో మొక్క జొన్న విత్తులు పూర్తిగా కాకుండానే చేను అంతా ఎండిపోతుంది.

నర్సయ్య కుటుంబం బాధలో మునిగిపోయింది. ఎండిన మొక్కజొన్న కోస్తారు. కంకుల బూరు తీస్తారు. ఎక్కడనో కొంచెం అక్కడక్కడా బలపడిన విత్తులున్నాయి. అన్నీ కలిపి నాలుగు బస్తాల కంకులు అవుతాయి. కైకిళ్లు రెండు బస్తాలు వేయగా కౌలు బస్తా పోగా మిగిలిన ఒక బస్తాను చూసిన నర్సయ్య, రాములు కన్నీటి పర్యంతం అయ్యారు. పెట్టుబడులు రాకపోగా చేసిన కూలీ పడలేదు .రాములు బడికి మరీ తప్పించి దున్నడం, గడ్డి తీయడం, మందులు చల్లడం, కాపలా కాయడం, కోయడం, కంకి బూరు తీయడం అనేక పనులు చేసాడు. రెండు రోజుల కైకిలి కూడా రానీ ధాన్యం చూసి కళ్ల నీళ్లు పెట్టుకున్నాడు. నర్సయ్య కుటుంబంలో కూతురు పెళ్లి ఖర్చులు, లక్ష్మి అనారోగ్య ఖర్చులు, పెట్టుబడి ఖర్చులు తలుచుకుంటూ కన్నీళ్లు పెట్టాడు. రైతులకు ములుగర్ర మిగులదన్నట్టు బాధపడ్డాడు. కొడుకు రాములు నాన్నా పంటభీమా చేస్తే బాగుండు. మా బడిలో సార్ చెప్పాడు. కరువుకాటకాలు వచ్చినా, వరదలు వచ్చినా పంటలు నష్టం జరిగితే డబ్బులు కట్టిస్తారటా మనము కడితే పంట భీమా వచ్చేది. ఎల్లారెడ్డి పేటలో పంట ఎండిపోతే భీమా చేసిన రైతులకు బీమా డబ్బులు చెల్లించారటా అన్నాడు. అనగానే సరే మనంకూడా పంటభీమా కడుదాం, మనలాంటి రైతులకు చెబుదాం అన్నాడు నర్సయ్య.

– డా.వాసరవేణి పర్శరాములు
9492193437











మగని కాలమందు మగువ కష్టించిన
సుతుల కాలమందు సుఖమునందు
కలిమి లేమి రెండు గల వెంతవారికి
విశ్వదాభిరామ! వినుర వేమ!

భర్తకాలంలో కష్టపడి గృహాన్ని కాపాడుకుంటే, కొడుకులు పెద్దవారైనప్పుడు సుఖపడవచ్చు. ఎంతవారికైనా కలిమి, లేమి రెండూ జీవితంలో వస్తాయి.

సూర్య www.suryaa.com
ఆదివారం అనుబంధం
12.10.2025

# బాధకు భయపడకు- అది బలాన్ని నేర్పుతుంది



జీవితంలో బాధలు తప్పవు. ఎవరు ఎంత పెద్దవారైనా, ఎంత సక్సెస్ అయినా ం దుఃఖం, ఆందోళన, నష్టం, విఫలం వంటి అనుభవాలు ప్రతి ఒక్కరికీ వస్తూనే ఉంటాయి. కానీ కొందరు ఆ బాధలతో కుంగిపోతారు, ఇంకొందరు అదే బాధలతో బలంగా మారిపోతారు.
అదే మనసు తీరు.

**కాగ్నిటివ్ రీఫ్రేమింగ్ (Cognitive Reframing):**
మన దృష్టికోణం బాధని ఎంత పెద్దదిగా, చిన్నదిగా చూపిస్తుందో మనం గ్రహించాలి. ఒక ఉద్యోగి తన కంపెనీ నుంచి తీసివేయబడితే "నా జీవితమే పోయింది" అని అనుకుంటారు.కానీ ఇంకొకరు అదే పరిస్థితిని "ఇది కొత్తగా ఆరంభించవచ్చు, నా నైపుణ్యాలను కొత్త రంగంలో ఉపయోగించగలను" అని చూస్తారు. ఈ విధంగా ఆలోచిస్తే బాధ తగ్గి, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.సైకాలజీలో దీన్ని Cognitive Reframing అంటారు %–% అంటే మన ఆలోచనల దిశను మార్చడం.

**కమ్యూనికేషన్ & సోషల్ సపోర్ట్ (Social Support):**
%నేటి యువత, ఉద్యోగస్తులు, మహిళలు ఎక్కువగా ఒత్తిడి, ఆందోళన, ఒంటరితనంతో బాధపడుతున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా కాలంలో ప్రతి ఒక్కరు సంతోషంగా కనిపిస్తున్నప్పటికీ, లోపల బాధతో ఉంటున్నారు.
ఇలాంటి సమయంలో మనసులోని బాధను పంచుకోవడం అత్యవసరం.తల్లిదండ్రులు, స్నేహితులు, కౌన్సెలర్తో మాట్లాడటం ఇది ఒక ఎమోషనల్ డిటాక్స్ లాంటిది. ఒక విద్యార్థి పరీక్షలో ఫెయిల్ అవ్వడం వల్ల కుంగిపోయాడు. కానీ తన టీచర్తో మాట్లాడి, కారణాలు అర్థం చేసుకున్న తర్వాత, తర్వాతి ప్రయత్నంలో టాప్ అయ్యాడు.
అది సోషల్ సపోర్ట్ శక్తి.

**మైండ్ఫుల్నెస్ & మెడిటేషన్ (Mindfulness and Meditation):** ఒత్తిడిని తగ్గించడానికి మైండ్ఫుల్నెస్, ధ్యానం అత్యంత ప్రభావవంతమైన సాధనాలు. ఇవి ఇప్పుడు కేవలం ఆధ్యాత్మిక పద్ధతులు కాదు – కార్పొరేట్ కంపెనీలు, స్కూల్స్, హాస్పిటల్స్ వరకు మెడిటేషన్ థెరపీని ఉపయోగిస్తున్నాయి. IT ఉ
ద్యోగాల్లో "బర్న్అౌట్ సింద్రోమ్" (Mental exhaustion) ఎక్కువగా కనిపిస్తోంది. రోజుకు 10 నిమిషాల మైండ్ఫుల్ బ్రీతింగ్ ప్రాక్టీస్ చేయడం ద్వారా ఆందోళన, నిద్రలేమి, హై బీపీ వంటి సమస్యలు తగ్గుతున్నాయని శాస్త్రీయంగా నిరూపించబడింది.

**లాస్ & గ్రీఫ్ మోడల్ (Loss & Grief Model):**
పియమైనవారి మరణం, విడాకులు, వ్యాపారం నష్టపోవడం %–% ఇవన్నీ తీవ్రమైన మానసిక వేదనలకు కారణం అవుతాయి.
**ఇలాంటి సందర్భాల్లో మనసు ఐదు దశలుగా మారుతుంది:**నిరాకరణ ⟶ ఆగ్రహం ⟶ మానసిక చర్చ ⟶ నిరాశ ⟶ అంగీకారం.
కరోనా కాలంలో అనేక కుటుంబాలు తమ సన్నిహితులను కోల్పోయాయి. మొదట షాక్, తర్వాత నిరాకరణ, ఆపై ఏడుపు, చివరికి జీవితాన్ని తిరిగి కొనసాగించాలనే ధైర్యం.
ఇదే మనిషి మానసిక పునరుద్ధరణ సామర్థ్యం (Psychological Resilience).

**లిసల్ఫ్–డిటర్మినేషన్ (Self-Determination):**
జీవితంలో బాధ్యతలు మనసుపై భారం కాకుండా, అర్థాన్ని ఇచ్చే అవకాశాలుగా చూడాలి.
ఒక సింగిల్ మదర్, పిల్లల భవిష్యత్తు కోసం రోజంతా కష్టపడుతుంది. ఆమెకు అలసట ఉన్నా, బాధతో కన్నీరు కారుస్తున్నా, అంతరంగంలో గర్వం ఉంటుంది – "నేను పని చేస్తే నా పిల్లలు బాగుపడతారు."
" అదే Self-determination స్వీయ నిశ్చయం, సార్థకతతో జీవించడం.
కళాశాల యువకుడు ప్రేమ విఫలమై డిప్రెషన్లోకి వెళ్లాడు. కౌన్సెలింగ్ తీసుకున్న తర్వాత తన భావాలను పాజిటివ్ ఎనర్జీగా మార్చి సంగీతం నేర్చుకున్నాడు. ఇప్పుడు చిన్న సంగీత దర్శకుడిగా ఎదుగుతు న్నాడు.
మధ్యవయ–స్కురాలు విడాకుల తర్వాత ధ్యానం, యోగా మొదలుపెట్టి మైండ్ఫుల్ లివింగ్ నేర్చుకుంది. ఇప్పుడు ఆమె సైకలాజికల్ హెల్త్ వర్క్షాప్లు చేస్తోంది.
రిటైర్డ్ ఉద్యోగి ఒంటరితనం వల్ల బాధపడ్డాడు. కానీ తన పాత స్నేహితులతో వాకింగ్ క్లబ్ ఏర్పాటు చేశాడు. ప్రతి ఉదయం నడక, చర్చలు, హాస్యం ం ఇవే అతనికి కొత్త జీవం ఇచ్చాయి.
ఈ చిన్నచిన్న ఉదాహరణలు ఒక పెద్ద సత్యం చెబుతున్నాయి బాధ ఎవరినీ విడిచిపెట్టదు, కానీ దాన్ని ఎదుర్కొనేవారినే గౌరవిస్తుంది."
బాధ అనేది జీవితానికి శాపం కాదు, అది మనసుకు శిక్షణ. ఎదురైన కష్టాన్ని సవాలు గా తీసుకుని, దాన్ని జయించే ప్రయత్నమే మనోబలం.
మానసిక ఆరోగ్యం అంటే కేవలం రోగం లేకపోవడమే కాదు.అది ప్రశాంతత, సానుకూలత, భావనల నియంత్రణ, బాధను ఎదుర్కొనే శక్తి.
దుఃఖం శాశ్వతం కాదు, కానీ దాన్ని జయించే మనోబలం మాత్రం శాశ్వతం కావాలి. ధ్యానం, సానుకూల ఆలోచన, కౌన్సెలింగ్, సంభాషణ, వ్యాయామం ఇవి నేటి కాలంలో మానసిక టీకాలు.
బాధను దూరం చేయలేము కానీ, దానిని బలంగా మార్చుకోవచ్చు.
అదే నిజమైన మానసిక ఆరోగ్యం.
"బాధ వస్తుంది మనల్ని కొట్టడానికి కాదు, లేపడానికి."



. డా హిప్నో పద్మ కమలాకర్
సైకాలజిస్ట్ & హిప్నో థెరపిస్ట్
హైదరాబాద్ - 93900 44031

# %ఖూ% టారిఫ్‌లతో ద్రవ్యోల్బణం, ఫెడ్ రేటు కోతలకు సహాయం

యునైటెడ్ స్టేట్స్ విధించిన అధిక దిగుమతి సుంకాలకు దేశాలు సర్దుబాటు చేసుకుంటున్నప్పటికీ, ఇప్పటివరకు యుఎస్ దేశీయ వినియోగదారుల ద్రవ్యోల్బణంపై ప్రభావం చాలా మితంగా ఉంది. కేవలం కొన్ని ఉత్పత్తులలో మాత్రమే అధిక సుంకాల ప్రభావం సిపిఐ ద్రవ్యోల్బణానికి బదిలీ చేయబడింది. ఇన్వెంటరీ ఫ్రంట్ లోడింగ్ మరియు సుంకాల రేట్ల కొనసాగింపుపై అనిశ్చితి వంటి అంశాలు ఇప్పటికే నమోదు చేయబడ్డాయి. ధరల పెంపునకు బదులుగా, వ్యాపారాలు ఉత్పత్తి నాణ్యత, దిగుమతి చేసుకునే దేశాలు, మరియు అమ్మకాల పరిమాణాన్ని పెంచడానికి ఆఫర్లలో సర్దుబాట్లు కూడా చేయవచ్చు.
శాన్ ఫ్రాన్సిస్కో ఫెడ్ ఇటీవల చేసిన ఒక అధ్యయనంలో, వినియోగ వస్తువులలో దిగుమతి కంటెంట్, పెట్టుబడి వస్తువుల కంటే చాలా తక్కువగా ఉందని మరియు వాటి ధరలో అధిక భాగం దేశీయ రవాణా ఖర్చులు మరియు ధరల మార్కప్‌లేనని కనుగొన్నారు. అంతేకాకుండా, కస్టమ్స్ రెవెన్యూ మరియు వస్తువుల దిగుమతి డేటాను ఉపయోగించి లెక్కించినప్పుడు, యుఎస్ దిగుమతులపై సగటు ప్రభావవంతమైన సుంకం రేటు జూలైలో కేవలం ది10% మాత్రమే ఉంది (కాగితంపై 17%ం ఉన్నప్పటికీ). వస్తువుల దారి మళ్లింపు మరియు ఆగస్టు 7వ తేదీకి ముందు రవాణాలో ఉన్న వస్తువులకు తాజా సుంకాల అసలు కట్–ఆఫ్ తేదీ అక్టోబర్ 5వ తేదీ కావడం దీనికి కారణంగా ఉండవచ్చు.
దీని ధరల ప్రభావం 2025 చివరిలో లేదా 2026 ప్రారంభంలో మాత్రమే కనిపిస్తుంది.
మరొక ప్రధాన అంశం వ్యాపార లాభాల మార్జిన్లు. వాస్తవ రంగాల వారీ ద్రవ్యోల్బణానికి మరియు వేతన మరియు ఉత్పాదకత వృద్ధి ద్వారా సమర్థించబడిన ద్రవ్యోల్బణానికి మధ్య అంతరాన్ని మేము కొలిచాము.
మహమ్మారికి ముందు (2017–19) ఈ అంతరం చాలా తక్కువగా ఉందని, కానీ 2021–24 మధ్య వివిధ సమయాలలో వివిధ రంగాలలో పెరిగిందని కనుగొన్నాము. ఇది తయారీ, వాణిజ్యం, సమాచారం, వృత్తిపరమైన & వ్యాపార సేవలు వంటి చాలా రంగాలలో అధిక లాభాల మార్జిన్లు ఉండే అవకాశం ఉందని సూచిస్తుంది. ఇది అధిక సుంకాల నుండి వచ్చే కొంత వినియోగదారుల ధరల ఒత్తిడిని వ్యాపారాలు భరించడానికి అనుమతిస్తుంది. సంస్థల ధరల నిర్ణయాలలో ఒక ముఖ్యమైన అంశమైన వినియోగదారుల డిమాండ్ బలహీనంగా ఉన్నందున ఇది ప్రత్యేకంగా వర్తిస్తుంది.
ఆటో, క్రెడిట్ కార్డ్ మరియు విద్యార్థి రుణాలలో డిఫాల్ట్ రేట్లు పెరిగాయి. గృహ కొనుగోలు స్థోమత మరియు సేవల వినియోగం, ముఖ్యంగా విచక్షణాధికార సేవలు, మితంగా ఉన్నాయి. ఆస్తి యజమానులకు మరియు ఇతరులకు మధ్య అంతరం పెరిగింది. విద్య & ఆరోగ్య సంరక్షణ వంటి అచక్రీయ/రక్షణాత్మక రంగాల ద్వారా ఉద్యోగాల చేరికలు తక్కువగా మరియు సంకుచితంగా ఉండటంతో కార్మిక విపణి మరింత స్పష్టంగా బలహీనపడింది,
అయితే చాలా చక్రీయ రంగాలు ఉద్యోగాలను కోల్పోయాయి. ఫెడ్ యొక్క బీజ్ బుక్‌లోని (ఆర్థిక పరిస్థితులపై అనధికారిక సమాచారం) బలహీనమైన వ్యాఖ్యానానికి మరియు ఉత్సాహభరితమైన హార్డ్ డేటాకు మధ్య వ్యత్యాసానికి ఈ చక్రీయ–అచక్రీయ అంతరమే కారణమని చెప్పబడింది. పిఎంఐ అవుట్‌పుట్–ధరల రీడింగ్‌లు కూడా తగ్గాయి, ఇది మితమైన బదిలీని సూచిస్తుంది. ఇవన్నీ ధరల ప్రభావం ఆలస్యం అయిందని మరియు ఒకేసారి పెరగడానికి బదులుగా, భవిష్యత్తులో మరింత సుదీర్ఘంగా ఉండవచ్చని సూచిస్తున్నాయి.
దీని నుండి ఫెడ్ ఊరట పొందవచ్చు. ఇప్పటివరకు ద్రవ్యోల్బణ ప్రభావం కేవలం కొన్ని వర్గాలలో మాత్రమే ఉన్నప్పటికీ, సమీప–కాల ప్రమాదం అధికంగానే ఉంది. సుంకాల నుండి ద్రవ్యోల్బణం స్వల్పకాలికమైనది మరియు ఒక–పర్యాయ ప్రభావం అని దాని బేస్ కేస్. ఎందుకంటే దీర్ఘకాలిక ద్రవ్యోల్బణ అంచనాలు ఇప్పటికీ దాని 2% లక్ష్యానికి అనుగుణంగా ఉన్నాయి. ఫెడ్ ఛైర్ ఇటీవల మాట్లాడుతూ, ఏప్రిల్ నుండి అధిక మరియు మరింత నిరంతర ద్రవ్యోల్బణ ప్రమాదాలు తగ్గాయని అన్నారు. ద్రవ్యోల్బణ స్వాప్ మార్కెట్లు కూడా ఇదే అంచనా వేస్తున్నాయి. 1–సంవత్సరం ద్రవ్యోల్బణం కంటే 2–సంవత్సరాల అంచనా ద్రవ్యోల్బణం తక్కువగా ఉంది, మరియు రెండూ ఇటీవల తగ్గాయి.
స్పష్టంగా బలహీనపడిన కార్మిక విపణి వైపు ప్రమాదాల సంతులనం మారడంతో, ఫెడ్ ఈ నెల ప్రారంభంలో రేట్లను తగ్గించింది. అంచనాల చుట్టూ ఉన్న అనిశ్చితి దృష్ట్యా, ఇది నిజ–సమయ డేటాపై ఎక్కువగా ఆధారపడింది. కార్మిక విపణి పరిస్థితులు బలహీనంగా ఉంటే లేదా మరింత తగ్గితే, అధిక సుంకాల కారణంగా తీవ్రమైన పెరుగుదలకు బదులుగా మితంగా పెరిగిన సిపిఐ గతిపథం మరియు రెండవ రౌండ్ ప్రభావాల తక్కువ సంభావ్యత, ఫెడ్ యొక్క ద్వంద్వ లక్ష్యాలను తక్కువ ఉద్రిక్తతలో ఉంచుతుంది. ఇది తదుపరి రేటు కోతలకు మద్దతు ఇస్తుంది. అందువల్ల యుఎస్ డాలర్ బలహీనంగా ఉండవచ్చు, ఇది వర్ధమాన మార్కెట్లకు మూలధన ప్రవాహాలకు సహాయపడుతుంది మరియు దేశీయ ద్రవ్య విధాన రూపకల్పనకు మరింత స్వేచ్ఛను అందిస్తుంది.



శ్రీజిత్ బాలసుబ్రమణియన్, వైస్ ప్రెసిడెంట్ & ఎకానమిస్ట్
- ఫిక్స్‌డ్ ఇన్‌కమ్, బంధన్ ఏఎంసి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
12.10.2025
ఆదివారం అనుబంధం

# మనసు బాగుంటేనే మనిషి బాగుంటాడు

ప్రతి వ్యక్తి తనదైన ప్రత్యేక రీతిలో ఉంటాడు. ఎవరి ఆలోచనలూ, చేష్టలూ, అలవాట్లూ మరోకరికి ఒకే విధంగా ఉండవు. ఇదే మనిషి వ్యక్తిత్వం %-% మన ప్రత్యేకత. కొందరు మాట్లాడే తీరు, ప్రవర్తన, ఎదుటివారితో వ్యవహరించే విధానం చూసి మనం వారిని మంచివాళ్లని అనుకుంటాం. మరికొందరిని మాత్రం తట్టుకోలేం. కానీ నిజానికి "ఇది మంచిది", "అది చెడ్డది" అని ఖచ్చితంగా చెప్పటం కష్టం. ఎందుకంటే ప్రతి వ్యక్తిలో మంచి-చెడు రెండూ ఉంటాయి. కానీ కొన్ని లక్షణాలు ఎక్కువైపోతే మాత్రం సమస్యలు మొదలవుతాయి. మనకే కాదు, మన చుట్టుపక్కల వాళ్లకీ ఇబ్బందులు కలిగిస్తాయి. ఇలాంటివి వ్యక్తిత్వ సమస్యలు అంటారు.

**వ్యక్తిత్వం ఎక్కడి నుంచి వస్తుంది?**

చిన్నప్పటి నుంచి మనం చూసే వాతావరణం, కుటుంబం, స్నేహితులు, స్కూలు, పెద్దల ప్రవర్తన ఇవన్నీ మన ఆలోచనా విధానాన్ని తీర్చిదిద్దుతాయి.కొన్ని గుణాలు తల్లిదండ్రుల నుంచి వస్తాయి, మరికొన్ని మనం నేర్చుకుంటాం. ఇలా మన మనసు, అలవాట్లు, విలువలు, ప్రవర్తన ఇవన్నీ కలిపి మన వ్యక్తిత్వంగా మారుతాయి.

**వ్యక్తిత్వ సమస్యల రకాలు**

1. అనుమానం: ఎవరినీ నమ్మని మనస్తత్వం. ప్రతీ ఒక్కరినీ అనుమానంతో చూడటం. ఇవాళ నన్ను చూసి నవ్వింది ఎందుకో?, అతను నాతో చెడుగా మాట్లాడాడు అని చిన్న విషయాన్నీ పెద్దదిగా చేసుకుంటారు. ఇలాంటివారు స్నేహాలు, బంధాలు నిలబెట్టుకోలేరు.

2. ఒంటరితనం: ఇలాంటివాళ్లు ఒంటరిగా ఉండటం ఇష్టపడతారు. ఎవరితోనూ కలవరు, మాట తక్కువ. ఆనందం, బాధ అన్నా భావోద్వేగాలు తక్కువగానే ఉంటాయి.

3. విచిత్ర ప్రవర్తన: ప్రతీ విషయంలో "నేను భిన్నంగా ఉండాలి" అనుకునేవారు. దుస్తులు, మాట, చేష్టల్లో తేడా. కొందరు "నాకు ప్రత్యేక శక్తులు ఉన్నాయి" అని కూడా నమ్ముతారు.

**రెండో వర్గం – ఇతరులకు ఇబ్బంది కలిగించే స్వభావాలు**




1. నేర స్వభావం: నైతిక విలువలు లెక్క చేయరు. అబద్ధం, మోసం, గొడవలు %-% ఇవన్నీ సాధారణంగా భావిస్తారు. ఇలాంటివారిలో పశ్చాత్తాపం ఉండదు. నాకిష్టం వచ్చిందే చేస్తా అనేది వీరి నడవడి.

2. ఊగిసలాట: ఒక క్షణం ప్రేమ, మరో క్షణం ద్వేషం. భావోద్వేగాలు క్షణాల్లో మారిపోతాయి. సంబంధాలు నిలవవు. నిర్ణయాలు తొందరపాటుగా తీసుకుని తరువాత బాధపడుతుంటారు.

3. దురభిమానం: నేనే గొప్ప అన్న భావన ఎక్కువ. ఇతరులను చిన్నచూపు చూడటం, వారి విజయాన్ని తట్టుకోలేకపోవడం. ఎవరూ మెచ్చుకోకపోతే కుంగిపోవడం.

4. ప్రదర్శన ప్రియులు: ఎక్కడ ఉన్నా అందరి దృష్టి తనపైనే ఉండాలని కోరుకునేవారు. అతిశయంగా మాట్లాడటం, చిన్న విషయాన్నీ పెద్దదిగా చెప్పటం వీరి లక్షణం.

మూడో వర్గం – భయం, ఆందోళనలతో కూడిన స్వభావాలు

1. అతి భయం: భయంతో కొత్త పనులకు దూరంగా ఉండటం. తప్పు చేస్తామేమో, వాళ్లు తిరస్కరిస్తారేమో అనే ఆలోచనలతో బాధపడుతుంటారు. ఫలితంగా ఆత్మవిశ్వాసం తగ్గిపోతుంది.

2. అతి చాదస్తం: ప్రతిదీ పర్ఫెక్ట్గా ఉండాలనుకోవడం. తప్పు జరిగితే తీవ్ర ఆందోళన. చిన్న తప్పుకీ బాధపడటం. ఇలాంటివారు తమకూ, చుట్టుపక్కల వాళ్లకూ ఒత్తిడి తెచ్చిపెడతారు.

**ఇది సమస్యా? లేక వ్యక్తిత్వ లోపమా?**

భిన్నంగా ఉండటం తప్పు కాదు. కానీ ఆ ప్రవర్తన మనకే గానీ, ఇతరులకీ నష్టం కలిగిస్తే అది వ్యక్తిత్వ సమస్య అవుతుంది. అంటే మన గుణాలు మాలాడాప్టివ్ స్థాయికి వెళ్లినప్పుడు చికిత్స అవసరం.

**చికిత్స – జాగ్రత్తలు**

వ్యక్తిత్వ సమస్యలకు ప్రత్యేక మందులు లేవు. కానీ కౌన్సెలింగ్, సైకోథెరపీ, బిహేవియర్ థెరపీ వంటి పద్ధతులు చాలా సహాయపడతాయి. భయం, ఆందోళన, ఒత్తిడిని నియంత్రించడానికి వ్యాయామం, యోగా, ధ్యానం చాలా ఉపయోగం. మద్యం, మాదకద్రవ్యాలు దూరంగా ఉంచాలి. కుటుంబసభ్యులు, స్నేహితులతో సాన్నిహిత్యంగా ఉండటం అవసరం.

**ముప్పు ఎక్కువగా ఎవరికి?**

చిన్నతనంలో ప్రేమ, శ్రద్ధ తక్కువగా దక్కినవారికి, తల్లిదండ్రుల తగాదాలు, ఘర్షణల మధ్య పెరిగినవారికి, బాల్యంలో వేధింపులు ఎదుర్కొన్నవారికి, కుటుంబంలో మానసిక సమస్యల చరిత్ర ఉన్నవారికి, మెదడులో రసాయన సమతుల్యత లోపం ఉన్నవారికి ముప్పు ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది.

సైకాలజిస్టులను సంప్రదించండి: మనసులో తేడా అనిపించినప్పుడు దాచిపెట్టకండి. చిన్న లక్షణాలు పెద్ద సమస్యలుగా మారకముందే గుర్తించండి. సైకాలజిస్టులను సంప్రదించండి. మనసు ఆరోగ్యంగా ఉంటేనే జీవితం సుఖంగా ఉంటుంది. వ్యక్తిత్వం మన గుర్తింపు కానీ అది మన బాధకు కారణం కాకూడదు



– డా. అట్ల శ్రీనివాస్ రెడ్డి
రీహాబిలిటేషన్ సైకాలజిస్ట్ఫ్యా
మిలీ కౌన్సిలర్
స్పెషల్ ఎడ్యుకేటర్

# భగవంతుడి విషయంలో నేటి మనిషి పరిస్థితి ఇదే..

సంసారజీవితంలో చాలామంది అమాయకంగా పడికొట్టుకుపోతుంటారు. అంతా తమ ప్రమేయంతోనే నడుస్తుందన్న అహంకారంతో ఉంటారు! కేవలం మనం కుటుంబజీవితాన్ని గడపడానికీ, మన వారసత్వాన్ని ఈ ప్రపంచంలో మిగిల్చి వెళ్ళడానికీ ఈ లోకంలోకి రాలేదు. అది అటు, ఇటుగా ఏ జీవరాశులైనా చేస్తూ ఉంటాయి. మనకే కాదు, మామూలు జంతుజాతులకు కూడా కుటుంబాలుంటాయి, వారసులూ ఉంటారు. కానీ మనం అంతకు మించిన భగవత్ చింతన కోసం ఈ లోకంలోకి వచ్చామని ఎవరికి వారు తెలుసుకోవాలి. పాతికేళ్ళ వయస్సులో మాదిరి, ముప్పాతిక వయస్సులో కూడా ఇల్లేమైపోతుందో, భార్యేమైపోతుందో, బిడ్డలేమైపోతారో అని చింతిస్తూ కూర్చుంటే, అంతకు మించిన అవివేకం మరోటి లేదు. మనకు మనమే కాకుండా పోయే రోజులు దగ్గర పడుతూ ఉంటే, ఇంకెవరో, ఏదో అయిపోతారని ఆందోళన పడుతున్నామంటే అవివేకమే!

అందుకే గౌతమ బుద్ధుడు ఇలా అంటాడు

**పుత్రా మే సంతి ధనం మే అస్తి ఇతి బాలో విహన్యతే ఎ ఆత్మా హి ఆత్మనో నాస్తి కుతః పుత్రః కుతో ధనమ్**



'నాకు కొడుకులున్నారు, ధనం ఉంది' అని ఆసక్తచిత్తులైన అజ్ఞానులు కష్టాలతో బాధపడుతూ ఉన్నారు. తనకు తానే లేనప్పుడు ఇక కొడుకులు, ధనం తనదెట్లా అవుతుందంటూ ప్రశ్నించాడు. కళకళలాడుతూ కళ్ళముందు తిరిగే భార్య.. సకలభోగాలలో ఓలలాడించిన కాసులు కూడా మిమ్మల్ని విడిచిపెట్టే రోజొస్తుందనీ, సమస్త కాలచక్రాన్ని తన కనుసన్నలతో తిప్పే కారుణ్యమూర్తి ఒకరున్నారనీ మరచి పోకూడదు. అలాగని అయినవారిని వదిలించుకోమని కాదు. వారి గురించే రేయీ పగలూ చింతించవద్దు.

సృష్టిలో మనిషి తప్ప, ఏ ఒక్క జీవి కూడా తరతరాలకు సరిపడా పోగు చేసుకోవాలని తాపత్రయపడదు. కారణం వాటికి ప్రకృతిపై, పరమాత్మపై పూర్తి విశ్వాసం. మనిషి పేరుకు పరిణతి చెందిన జీవిగా చెప్పుకుంటూ, మరోవైపు ప్రకృతి నియమాలకు విరుద్ధంగా, పరమాత్మ ప్రణాళికకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ ఉంటాడు. పులి కూడా ఆకలైనప్పుడే వేటాడుతుంది. గుహ నిండా జింక మాంసాన్ని నింపుకొని సంవత్సరాల తరబడి తింటూ కూర్చోదు. పిల్లలను ఓ మూలన భద్రంగా కూర్చుండమని, తనే ఒళ్ళుగుల్ల చేసుకొని మాంసపు ముక్కలు తెచ్చి తినిపించదు. కానీ మనం మాత్రం మన మునిమనుమడు కూడా ఏ చీకూ చింత లేకుండా తింటూ కూర్చోవాలనీ, ఇప్పటి మన ఆయువునంతా కరిగిస్తూ, క్షణం తీరిక లేకుండా చింతిస్తూ కాసులు కూడబెడుతూంటాం. ఇలాంటి సమయంలో ఎవరైనా మన పుణ్యం కొద్దీ వచ్చి, 'కాస్త గుడికెళదామా, ఏదైనా సంఘసేవ చేద్దామా' అని అంటే నాకు తీరికెక్కడిదని తప్పించుకుంటాం. ఇలాంటి మన దుఃస్థితిని ముందే ఊహించి ప్రహ్లాదుడు...

అచ్చపు చీకటింబడి గృహవ్రతులై విషయ ప్రవిష్టులై చచ్చుచు పుట్టుచున్ మరల చర్వితచర్వణులైన వారికిం జెచ్చెర బుట్టునే పరులు సెప్పిననైన నిజేచ్ఛనైన నే మిచ్చిన నైన కానలకు నేగిననైన హరిప్రబోధముల్?... అంటాడు..'కొందరు గాఢమైన కారుచీకటి లాంటి ఈ మాయలో పడి కోరికలు చంపుకోకుండా సంసారం సాగిస్తూ ఉంటారు. అటువంటి మూరు లకు శ్రీహరిపై భక్తి తానంతట అది పుట్టదు. ఒకవేళ ఇతరులు బోధించినా కలుగదు. ఏమైనా ఇచ్చి ఆశ చూపించినా వారికి దేవుని మీద భక్తి ఏర్పడదు. ఆఖరికి అడవుల్లోకి తీసుకెళ్ళినా ఫలితం ఉండదు. భగవంతుడి మీదకు అంత త్వరగా మనస్సు పోతుందా!' అంటూ ఆవేదనపడతాడు.

కాబట్టి మనిషికి భగవంతుడి మీద విశ్వాసం ఉండాలి, అలాగే ఎప్పుడూ పనులు అంటూ భగవంతుడినే దూరం పెట్టేలా ఉండకూడదు.

సూర్య
www.suryaa.com
12.10.2025



# భారత్-పాక్ మధ్య యుద్ధం తప్పదా?



**భారత్, పాకిస్తాన్ మధ్య సంబంధాలు పూర్తిగా క్షీణించి.. ఉద్రిక్తతలు మరింత తీవ్రం అయ్యాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాక్ను దెబ్బకొట్టేందుకు.. భారత్ దాడి చేయాల్సిందేననే డిమాండ్లు దేశవ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఈ పరిణామాలతో అలర్ట్ అయిన పాక్.. సరిహద్దుల్లోకి సైన్యాన్ని మోహరించింది. ఈ పరిస్థితులు చూస్తుంటే.. ఏదైనా చిన్న సంఘటన అయినా.. రెండు దేశాల మధ్య యుద్ధానికి దారి తీసే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఎప్పుడేం జరుగుతుందోననే ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలోనే ఒక వేళ భారత్-పాక్ మధ్య యుద్ధం వస్తే.. ఎవరి సైనిక శక్తి, ఆయుధ శక్తి ఎంత ఉంది. భారత సైన్యంతో పాక్ ఆర్మీ ఎంత వరకు పోరాడగలుగుతుంది అనేది ఈ స్టోరీలో చూద్దాం.**

భారత్ పాక్ మధ్య ఇప్పుడు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొనగా.. తాజాగా పహల్గామ్ ఉగ్రదాడితో అవి తారస్థాయికి చేరుకున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్పై అనేక ఆంక్షలు విధించిన భారత్.. నికేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశమై 5 కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో సింధూ జలాల పంపిణీ ఆపడం, పాక్ వాసులకు వీసాల రద్దు, అట్టారీ సరిహద్దు మూసివేత, భారత్లోని పాక్ అధికారుల తొలగింపు, ఇస్లామాబాద్లోని భారత అధికారులను వెనక్కి రప్పించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలకు ప్రతీకారంగా భారత్పై పాక్ కూడా అలాంటి నిర్ణయాలే తీసుకుంది. సిమ్లా ఒప్పందం రద్దు, భారత్తో వాణిజ్య సంబంధాలు తెంచుకోవడం, పాక్ ఎయిర్స్పేస్ను భారత్ ఉపయోగించుకోకుండా అడ్డుకోవడం, భారతీ-యులకు సార్క్ వీసాలు రద్దు, ఇస్లామాబాద్లోని భారత దౌత్య అధికారుల తగ్గింపు సహా పలు నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలోనే రెండు దేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొంది. పహల్గామ్లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశ రక్తం మరిగిపోతోంది. పాకిస్తాన్పై నిరంతరం కఠిన చర్యలు తీసుకుంటోంది భారత్ సర్కార్. సింధు జల ఒప్పందం రద్దుతో మొదలైన ఆంక్షలు.. దౌత్య సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. వ్యాపార, వాణిజ్య, పోస్టల్ సేవలు మూసివేశారు. అయితే, ఈ చర్య అంతా ట్రైలర్ రూపంలో కనిపిస్తుంది. పాకిస్తాన్ పై ఇంకా అసలు దాడి జరగనేలేదు. ప్రధానమంత్రి మోదీ ఇందుకు సంబంధించి తాళపుచెవిని సైన్యానికి అప్పగించారు. భారతదేశం దూకుడు వైఖరి, పాకిస్తాన్ చర్యలను చూస్తుంటే, యుద్ధం ఖాయంగా కనిపిస్తుంది.పాకిస్తాన్పై భారతదేశం దాడి చేస్తుందని దాని సన్నాహాలను బట్టి స్పష్టంగా తెలుస్తోంది. పాకిస్తాన్లోకూర్చున్న ప్రజలకు కూడా ఇది తెలుసు. ఈ క్రమం లోనే పాకిస్తాన్ మాజీ హైకమిషనర్ అబ్దుల్ బాసిత్ ఇటీవల సంచలన ప్రకటన చేశారు. రష్యాలో విజయ దినోత్సవం తర్వాత భారతదేశం పాకిస్తాన్పై దాడి చేసే అవకాశం ఉందని ఆయన అన్నారు. దీంతో పాకిస్థానియుల్లో మరింత గుబులు రేపుతోంది. రష్యా విజయ దినోత్సవం కి ప్రధానమంత్రి మోడీ హాజరు కావాల్సి ఉంది. కానీ పాకిస్తాన్తో ఉద్రిక్తత కారణంగా ఆయన పర్యటనను రద్దు చేసుకున్నారు. రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ప్రధాని స్థానంలో వెళ్లాల్సి ఉంది, కానీ ఆయన కూడా వెళ్లడం లేదు. భారత రక్షణ కార్యదర్శి ప్రధాని మోదీతో ప్రత్యేకంగా సమావేశమైన ప్రస్తుత పరిస్థితులు వివరించారు. ఈ పరిణామాలన్నింటిని పరిశీలిస్తే, ఎదో కీలక ఘట్టం చోటు చేసుకోబోతున్నట్లు అర్థమవుతోంది.

అబ్దుల్ బాసిత్ ప్రకటనతో పాటు, భారతదేశం సన్నాహాలు కూడా మే 10 లేదా 11 తేదీలలో పాకిస్తాన్పై దాడి చేయవచ్చని సూచిస్తున్నాయి. వాస్తవానికి, మే 7న, దేశంలోని 244 జిల్లాల్లో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో, పౌరులకు యుద్ధ సమయంలో తమను తాము ఎలా రక్షించుకోవాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. దేశప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఈ కసరత్తు సమయంలో సైరన్ కూడా మోగుతుంది. ఇది 1971 తర్వాత మొదటిసారి జరుగుతుంది.

పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ కూడా కాశ్మీర్లోని నియంత్రణ రేఖపై భారతదేశం ఎప్పుడైనా సైనిక దాడి చేయవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. వార్తా సంస్థ పిటిఐ నివేదిక ప్రకారం, ఇస్లామాబాద్లో పాక్ మంత్రి మాట్లాడుతూ, భారతదేశం ఎప్పుడైనా నియంత్రణ రేఖపై దాడి చేయగలదని వార్తలు ఉన్నాయని అన్నారు. న్యూఢిల్లీకి తగిన సమాధానం ఇస్తామని బెదిరించారు. మరోవైపు సిమ్లా ఒప్పందాన్ని రద్దు చేసుకున్న పాకిస్థాన్, ఉగ్రదాడి తర్వాత నిత్యం సరిహద్దులో ఏదోక చోట కాల్పుల ఉల్లంఘనకు పాల్పడుతోంది పాకిస్థాన్. దీన్ని భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొడుతోంది.

అయితే 1971లో భారత్-పాకిస్తాన్ యుద్ధానికి ముందు చివరిసారిగా ఇటువంటి మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ డ్రిల్ నిర్వహించిన నాలుగు రోజులకే రెండు దేశాల మధ్య యుద్ధం మొదలైంది. తరువాత నవంబర్ చివరి వారంలో ఒక మాక్ డ్రిల్ నిర్వహించారు. డిసెంబర్ 3న యుద్ధం ప్రారంభమైంది. మాక్ డ్రిల్ కు ముందు, వైమానిక దళం ఉత్తరప్రదేశ్లోని గంగా ఎక్స్ ప్రెస్ వేపై ప్రాక్టీస్ నిర్వహించింది. దీనిలో యుద్ధ విమానాలు తమ బలాన్ని ప్రదర్శించాయి. వైమానిక దళం ఎక్స్ప్రెస్వేపై రెండు దశల్లో అపూర్వమైన సైనిక విన్యాసాలను నిర్వహించింది.



సూర్య
www.suryaa.com
ఆదివారం అనుబంధం
12.10.2025



ఇందులో, పగలు, రాత్రి రెండింటి లోనూ యుద్ధ విమానాలు ఎగరడం, ల్యాండింగ్, టేకాఫ్, తక్కువ ఎత్తులో ఎగరడం వంటి పోరాట పద్ధతులను ప్రదర్శించారు. రాత్రి 9 నుండి 10 గంటల మధ్య జరిగిన నైట్ ల్యాండింగ్ ఈ విన్యాసాలలో ముఖ్యాంశం, భారత వైమానిక దళం అత్యాధునిక సామర్థ్యాలను ప్రదర్శించింది.

**. ఎవరి సైనిక, ఆయుధ శక్తి ఎంత? :** భారత్తో పోల్చుకుంటే పాకిస్తాన్ జనాభా పరంగా, సైనిక పరంగా, ఆయుధాల పరంగా, ఆర్థిక పరంగా, రాజకీయ పరంగా, అంతర్జాతీయ సహకారం పరంగా అన్ని రంగాల్లో వెనకబడే ఉంది. ఇప్పటికే అడుక్కుతినే స్థాయిలో ఉన్న పాకిస్తాన్.. భారత్తో యుద్ధం వస్తే ఇంకా పాతాళానికి పడిపోతుందనే విషయం తెలిసినా.. ఆ దేశం కవ్వింపు చర్యలకు దిగుతూనే ఉంది. విదేశీ మారక నిల్వలు పూర్తిగా అడుగంటిపోయి.. రోజు గడవాలంటే విదేశాలు, విదేశీ సంస్థలు, అంతర్జాతీయ సంస్థల వద్ద చేతులు చాచి అడుక్కుంటోంది. పాక్ ఆర్థిక వ్యవస్థ తీవ్ర పతనావస్థలో ఉంది. మరోవైపు.. అంతర్గతంగా పాక్లో అనేక రాజకీయ, వేర్పాటువాద సవాళ్లు ఉన్నాయి. ప్రభుత్వం, సైన్యం మధ్య కూడా సఖ్యత లేదు. ఒకవైపు ప్రత్యేక దేశం కోసం ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న బలూచిస్తాన్.. ఇటీవలి కాలంలో పాక్కు పెద్ద తలనొప్పిగా మారింది. ఇలాంటి సమయంలో భారత్తో యుద్ధం అంటే పాకిస్తాన్ ఇంకా నష్టపోవాల్సిన పరిస్థితే ఉంటుంది.

**భారత త్రివిధ దళాల బలం:** గ్లోబల్ ఫైర్ పవర్ వెబ్ సైట్ ప్రకారం.. 2025 మిలటరీ ర్యాంకింగ్లలో భారతదేశం పాకిస్థాన్ కంటే ముందుస్థానంలో ఉంది. అంతర్జాతీయ సైనిక శక్తికి సంబంధించి 145 దేశాల జాబితాలో భారత్ 4 వ స్థానంలో ఉంటే పాకిస్తాన్ 12వ స్థానంలో ఉంది. ఇక భారత్ వద్ద దాదాపు 22 లక్షలకు పైగా సైన్యం ఉన్నట్లు గ్లోబల్ ఫైర్ పవర్ పేర్కొంది. అలాగే, 4,201 యుద్ధ ట్యాంకులు, దాదాపు లక్షా 50 వేల ఆర్మర్డ్ వెహికల్స్, 100 సెల్ఫ్ ప్రొపెల్డ్ ఆర్టిలరీ, 3,975 టోవ్డ్ ఆర్టిలరీ ఉన్నాయి. దీంతో పాటు మల్టీ బారెల్ రాకెట్ ఆర్టిలరీ 264 ఉన్నాయి.



భారత వాయుసేన వద్ద 3 లక్షల 10 వేల మంది బలగం ఉంది. అలాగే, 2,229 విమానాలుండగా.. వాటిలో 513 ఫైటర్ విమానాలు, 270 రవాణా విమానాలు, 130 అటాక్ ఎయిర్క్రాఫ్ట్లు, 351 శిక్షణ విమానాలు, ఆరు ట్యాంకర్ ఫ్లీట్ ఎయిర్క్రాఫ్ట్లున్నాయి. అంతేకాదు, భారత సైన్యానికి చెందిన మూడు విభాగాల దగ్గర 899 హెలికాప్టర్లున్నాయి. వాటిలో 80 అటాక్ హెలికాప్టర్లు ఉన్నాయి.

ఇక భారత నౌకాదళం దగ్గర చూసుకుంటే.. లక్షా 42 వేల మంది సెయిలర్లు ఉన్నారు. అలాగే, రెండు విమాన వాహక నౌకలు సహా మొత్తం 293 నౌకలుండగా.. వాటిలో 13 డిస్ట్రాయర్లు, 14 ఫ్రిగేట్లు, 18 సబ్మెరైన్లు, 18 కర్వెట్టీలు ఉన్నాయి. భారత ఆర్మీ పరిధిలో 311 ఎయిర్పోర్టులు, 56 పోర్టులు ఉన్నాయి.

**పాకిస్థాన్ త్రివిధ దళాల బలం:** గ్లోబల్ ఫైర్ పవర్ ప్రకారం.. పాకిస్తాన్ సైన్యంలో దాదాపు 13 లక్షల 11 వేల మంది సైనికులు ఉన్నారు. లక్షా 24 వేల మంది నౌకాదళ సిబ్బంది, 78 వేల వైమానిక సిబ్బంది ఉన్నారు. ఇక పాకిస్థాన్ దగ్గర మొత్తం 1,399 ఎయిర్ క్రాఫ్టుండగా.. వాటిలో 328 ఫైటర్ జెట్లు, 90 ఎటాక్ టైప్స్, 64 ట్రాన్స్పోర్ట్ విమానాలు, 565 ట్రైనర్లు, 4 ట్యాంకర్ ఫ్లీట్లు, 373 హెలికాప్టర్లు(ఇందులో 57 ఎటాక్ హెలికాప్టర్లు) ఉన్నాయి. అలాగే, 2,627 ట్యాంకులు, 662 సెల్ఫ్ ప్రొపెల్లడ్ ఆర్టిలరీ, 2,629 టోడ్ ఆర్టిలరీ, 600 మల్టీబ్యారల్ ఆర్టిలరీ ఉన్నాయి. ఇక పాకిస్తాన్ నౌకాదళం దగ్గర మొత్తం 121 యుద్ధ నౌకలున్నాయి. వాటిలో 9 ఫ్రిగేట్లు, 9 కార్వెట్టులు, 8 సబ్మెరైన్లు, 69 పెట్రోల్ నౌకలున్నాయి. పాకిస్తాన్ ఆర్మీ పరిధిలో మూడు పోర్టులు మాత్రమే ఉన్నాయి. దీంతో పాటు 116 ఎయిర్పోర్టులు, 60 మర్చంట్ మెరైన్ ఫ్లీట్లు ఉన్నాయి.



స్వీడిష్ థింక్ ట్యాంక్ స్టాక్హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (%ూ×ూ=×%) ప్రకారం.. భారత్ దగ్గర 172 న్యూక్లియర్ వార్హెడ్లు ఉండగా.. పాకిస్తాన్ దగ్గర 170 ఉన్నాయి. ఇక రెండు దేశాలు ఎన్ని అణు ఆయుధాలను కలిగి ఉన్నాయనే దానిపై స్పష్టత లేదు. కాగా చైనా వద్ద మాత్రం 500 వరకు అణ్వాయుధాలున్నట్లు సమాచారం.

**రెండు దేశాల దగ్గర ఎన్ని డ్రోన్లు ఉన్నాయంటే? :** గతేడాది నుంచి ఇరు దేశాలు తమ డ్రోన్ల సంఖ్యను భారీగా పెంచుకున్నాయి. అయితే, భారత్తో పోలిస్తే పాకిస్తాన్ దగ్గర తక్కువ డ్రోన్లు ఉన్నాయి. కానీ, పాకిస్తాన్ దగ్గర అనేక రకాల సామర్థ్యం ఉన్న 10 నుంచి 11 రకాల డ్రోన్లు ఉన్నట్లు సమాచారం. టర్కీ, చైనా నుంచి పాకిస్తాన్ డ్రోన్లు దిగుమతి చేసుకుంటోంది.

## ఇరు దేశాల మధ్య ఎప్పుడెప్పుడు ఘర్షణలు తలెత్తాయంటే..?

♦ 1947 నుంచి భారతదేశం, పాకిస్థాన్ దేశాల మధ్య నాలుగు సార్లు యుద్ధాలు జరిగాయి.

♦ మొదటి ఇండో -పాక్ యుద్ధం (1947- 1948) మధ్య కాలంలో జరిగింది. స్వాతంత్ర్య వచ్చిన వెంటనే కాశ్మీర్ ప్రాంతం కోసం ఇరు దేశాలు తలపడ్డాయి. ఈ యుద్ధం 1947 అక్టోబర్ 21 నుంచి 1948 డిసెంబర్ 31 వరకు కొనసాగింది. ఐక్యరాజ్యసమితి కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చింది.

♦ రెండవ ఇండో-పాక్ యుద్ధం 1965లో జరిగింది.. పాక్ కాశ్మీర్ లోకి చొరబడటానికి ప్రయత్నించింది. ఆ సమయంలో పాక్ దళాలు భారత దేశం ఆధీనంలో ఉన్న ప్రాంతాల్లోకి ప్రవేశించి తిరుగుబాటును ప్రేరేపించడానికి ప్రత్నించాయి. దీంతో భారతదేశం పశ్చిమ పాకిస్థాన్ పై పూర్తిస్థాయి సైనిక చర్యను ప్రారంభించింది. యుద్ధం 17రోజుల పాటు జరిగింది. సోవియట్ యూనియన్, అమెరికా జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. దీంతో కాల్పుల విరమణ ప్రకటించారు. పాకిస్థాన్ తిరుగుబాటుతో కారణమైన ఈ యుద్ధంలో భారతదేశం పైచేయి సాధించింది.

♦ 1971 ఇండో-పాక్ యుద్ధం (బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం).. పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఒక కీలకమైన సంఘటన. ఈ యుద్ధంలో బంగ్లాదేశ్ ప్రజలు పాకిస్తాన్ సైన్యం నుండి స్వాతంత్ర్యం కోసం పోరాడారు. ఈ పోరాటంలో భారతదేశం వారిని మద్దతు ఇచ్చింది. ఈ యుద్ధం 1971 డిసెంబర్ 16న బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం సాధించడంతో ముగిసింది. ఆ సమయంలో భారత సైన్యం దాదాపు 15000 చదరపు కిలోమీటర్ల వరకు పాకిస్థాన్ భూభాగాన్ని ఆక్రమించింది. అయితే, ఆ భూమిని తరువాత సిమ్లా ఒప్పందంలో భాగంగా పాకిస్తాన్కు తిరిగి బహుమతిగా ఇచ్చింది.

♦ కార్గిల్ యుద్ధం (1999).. జమ్మూకశ్మీర్ లోని కార్గిల్ జిల్లాలో పాకిస్థాన్ దళాలు ఆక్రమించిన భూభాగాలపై భారతదేశం తిరిగి నియంత్రణ సాధించింది. పాకిస్థాన్ దళాలు కాశ్మీర్ లోని కార్గిల్ జిల్లాలో భారత భూభాగంలోకి చొరబడ్డాయి. భారతదేశం సైనిక చర్యతోపాటు.. పాకిస్థాన్ ను దౌత్యపరంగా కూడా ఎదుర్కొంది. చొరబాటు జరిగిన రెండు నెలల్లోనే వారు ఆక్రమించిన భూభాగాన్ని తిరిగి భారత్ సైన్యం స్వాధీనం చేసుకుంది. అమెరికా సహా అంతర్జాతీయంగా పాకిస్థాన్ పై ఒత్తిడి పెంచడంలో భారత్ విజయవంతం అయింది. దీంతో పెద్దెత్తున సైనిక దాడులు జరుగుతాయని భావించిన పాకిస్థాన్.. వెనక్కి తగ్గింది. ఈ యుద్ధంలో పాకిస్థాన్ 4వేల మంది సైనికులను కోల్పోయింది. ఇది పాకిస్థాన్ కు ఎదురైన అతిపెద్ద ఓటముల్లో ఒకటి.

♦ కార్గిల్ యుద్ధం తరువాత కూడా పలు సందర్భాల్లో భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తాయి. 1984-2023 మధ్య సియాచిన్ ఘర్షణ, 2001- 2022 మధ్య కాలంలో భారత పార్లమెంట్ పై దాడి తరువాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తలెత్తాయి. సైనిక ప్రతిష్టంభన ఏర్పడింది. దౌత్య ప్రయత్నాల ద్వారా ఉద్రిక్తతలు తగ్గాయి.

♦ 2016లో ఉరి దాడికి ప్రతీకారంగా భారతదేశం ఎల్ఓసీ అంతటా ఉగ్రవాద లాంచ్ ప్యాడ్లపై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది.

♦ 2019లో పుల్వామా ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత వైమానిక దళం పాకిస్థాన్ ప్రాంతం బాలాకోట్ లోని ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు నిర్వహించింది.



జర్మనీ, ఇటలీ నుంచి కూడా పాకిస్తాన్ డ్రోన్లు కొనుగోలు చేసింది. బరాఖ్, శహపర్ వంటి డ్రోన్లను కూడా పాకిస్తాన్ తయారుచేస్తోంది. టర్కీకి చెందిన అధునాతన బైరాక్తర్ డ్రోన్లు టీబీ2, ఎకెంజీ పాకిస్తాన్ దగ్గర ఉన్నాయి. 'వాంగ్ లాంగ్ 2' సీహెచ్ 4 వంటి డ్రోన్లను కూడా చైనా నుంచి పాకిస్తాన్ కొనుగోలు చేసింది. ఇక 3.5 బిలియన్ డాలర్ల విలువైన ప్రిడేటర్ డ్రోన్లు కొనుగోలు చేయడానికి భారత్ గత ఏడాది అక్టోబరులో అమెరికాతో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. ప్రిడేటర్ డ్రోన్లను ప్రపంచంలో అత్యంత ప్రమాదకర డ్రోన్లుగా భావిస్తారు. వీటితో పాటు 500 మిలియన్ డాలర్ల విలువైన బాంబులు, లేజర్ గైడెడ్ మిస్సైల్స్ కూడా భారత్ కొనుగోలు చేయనుంది. ఆ డ్రోన్లతో నిర్దేశిత లక్ష్యాలను ఛేదించవచ్చు.

**భారత్-పాక్ యుద్ధానికి అవకాశం ఉందా? :** పహల్గామ్ ఉగ్రదాడిని భారత్ చాలా తీవ్రంగా పరిగణిస్తోంది. అంతేకాకుండా ఈ దాడి చేసిన ఉగ్రవాదులు ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి మట్టిలో కలిపేస్తామని.. స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర హెచ్చరికలు చేశారు. కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్నాథ్ సింగ్ కూడా ఇలాగే తీవ్రంగా స్పందించారు. నేరుగా యుద్ధమార్గాన్నే ఎంచుకోకుండా భారత్ పలు దౌత్య, ఆర్థిక పరంగా చర్యలు తీసుకుంటోంది.

అయితే యుద్ధం విషయంలో భారత్ పెట్టుకున్న రూల్ మాత్రం ఎన్నటికీ మారదు. మొదట ప్రత్యర్థి దాడి చేస్తేనే.. దానికి ప్రతిస్పందించడం తప్ప.. భారత్ ఎన్నడూ మొదట యుద్ధానికి కాలు దువ్వదు. ప్రస్తుతం ఇరు దేశాల సరిహద్దుల వద్ద పర్యవేక్షణ పెరిగినా, సైన్యం, ఆయుధాలను మోహరించినా.. యుద్ధం జరగడం అనేది చివరి పరిష్కారంగా మాత్రమే రెండు దేశాలు భావిస్తున్నాయి. ఎందుకంటే ఒకసారి యుద్ధం గనక ప్రారంభమైతే.. రెండు దేశాలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. సైనిక పరంగా పాక్ కంటే అత్యంత బలంగా ఉన్న భారత్.. పాక్ కవ్విస్తే తప్ప యుద్ధభూమిలో అడుగుపెట్టదు. అయితే పాక్ వద్ద అణ్వాయుధాలు భారీగా ఉండటం.. తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకసారి అణ్వాయుధాలు ప్రయోగిస్తే.. దాని వల్ల కలిగే నష్టం ఊహించడం కూడా చాలా కష్టంగా ఉంటుంది.

**పాకిస్థాన్ చర్యలు.. :** పాకిస్థాన్ 50కి పైగా డ్రోన్లను భారత్ పైకి ప్రయోగించింది. భారత్ సిస్టమ్ ద్వారా వాటిని అడ్డుకుంది. భారత్ లాహోర్లో బాంబు పేలుళ్ల జరిపి పాకిస్థాన్కు గట్టి వార్నింగ్ ఇచ్చింది. పాకిస్థాన్ ప్రధానంగా జమ్మూ, పంజాబ్, రాజస్థాన్ సరిహద్దుల్లో కాల్పులు జరుపుతోంది.

**జోక్యం చేసుకునేది లేదు: జేడీ వాన్స్ :** అయితే, అమెరికా యుద్ధంలో జోక్యం చేసుకునేది లేదని ఇప్పటికే స్పష్టం చేసింది. భారత్- పాకిస్థాన్ రెండు అణ్వాయుధ దేశాలు కావడంతో, ఈ యుద్ధానికి ముగింపు పలకాలని ఆశిస్తున్నట్లు అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. మరొకవైపు, తాను మధ్యవర్తిత్వం వహించేందుకు సిద్ధమే అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు.

**చైనా స్పందన :** భారత్-పాకిస్థాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో మరోసారి చైనా స్పందించింది. ఇరు దేశాలు సంయమనం పాటించాలని గట్టిగా కోరింది. పరిస్థితులను ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నామని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించింది. ఈ సమస్యను ముగింపు పలికేందుకు అవసరమైతే నిర్మాణాత్మక పాత్ర పోషించేందుకు సిద్ధమేనని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఉద్రిక్తత పెరగడం పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపింది.

భారత్-పాకిస్థాన్ల మధ్య జరుగుతున్న సైనిక దళాల ఘర్షణపై చైనా.. నిన్న కూడా(శుక్రవారం) స్పందించిన సంగతి తెలిసిందే. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆ దేశం ప్రకటించింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ.. భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా కానీ చైనా వ్యతిరేకిస్తుందంటూ ఆయన స్పష్టం చేశారు.

కాగా, భారత్-పాక్ సైనిక ఘర్షణలో జోక్యం చేసుకోవటం మా పని కాదు' అని అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ విస్పష్టమైన ప్రకటన చేశారు. అలాగే.. భారత్-పాకిస్తాన్ మధ్య ఘర్షణలు పూర్తిగా ఆగిపోవాలని కోరుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ఇరు దేశాలు సంయమనం పాటించాలని కోరారు. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్టుగా భారత్%-%పాక్ మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్నా యని వెల్లడించారు. మొదట ఉగ్రవాదులు దాడి చేశారు కాబట్టి తర్వాత భారత సైన్యం ప్రతిదాడి చేసిందని పరోక్షంగా అంగీకరించారు

బి వి రమణ
94407 40015




## ఇప్పటివరకు జరిగింది ఇదే..



పాకిస్తాన్ జమ్మూ టార్గెట్గా డ్రోన్ దాడులు చేసింది. ఎయిర్పోర్ట్ సహా ఏడుచోట్ల భారీ పేలుళ్లకు యత్నించింది. భారత సరిహద్దు గ్రామాలపై దాడులు జరిగాయి.

భారత్ ప్రతి దాడికి దిగి లాహోర్లో బాంబు పేలుళ్ల జరిపి, పాకిస్థాన్కు వార్నింగ్ ఇచ్చింది.

పాక్ గత రాత్రి నుంచి ఇండియాలోని 15 నగరాలపై దాడులకు యత్నించింది.

భారత్ ప్రతి దాడి లో భాగంగా పాక్లోని 9 నగరాలపై దాడులు చేస్తోంది.

ప్రధానంగా లాహోర్(, సియోల్కోట్పై ఇండియన్ ఆర్మీ ప్రతిదాడికి దిగింది. పాక్ దాడులన్నీ జమ్మూ, పంజాబ్, రాజస్థాన్ లోనే జరుగుతున్నాయి. భారత్ ప్రతీ దాడినీ s-400 సిస్టమ్ ద్వారా అడ్డుకుంటోంది.

ఇండియాలోని మిగతా నగరాల్లో హై అలర్ట్ ఉంది. ఇప్పటికే పలు నగరాల్లో విమాన సర్వీసులు రద్దయ్యాయి.

ప్రధాని నరేంద్ర మోదీ రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్, రాష్ట్రాల సీఎంలు యుద్ధ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

ఆదివారం అనుబంధం

12.10.2025

అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, సురభి ప్రభావతి, శుభలేఖ సుధాకర్ వంటి వాళ్ళు ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'అరి'. ఈరోజు పెద్దగా చప్పుడు లేకుండా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను ఎంతవరకు మెప్పించిందో ఈ రివ్యూ ద్వారా తెలుసుకుందాం రండి

**కథ :**

మనిషిలో ఉండే 6 రకాల తత్వాలు కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాల వంటి వాటిని ఆధారం చేసుకుని తీసిన కథ ఇది.షాదాబ్ హోటల్లో టీ మాస్టర్ గా పనిచేసే అమూల్ కుమార్ (వైవా హర్ష)కు సన్నీ లియోన్ అంటే వ్యామోహం ఎక్కువ. ఎలాగైనా బాగా డబ్బు సంపాదించి ఒక్క రాత్రి అయినా ఆమెతో గడపాలనేది అతని కోరిక. మరోపక్క ఎయిర్ హోస్టెస్ గా పనిచేసే ఆత్రేయి(అనసూయ)కి తన కొలీగ్ లైఫ్ స్టైల్ చూసి జెలస్ ఫీలవుతూ ఉంటుంది. ఆమెలా అందంగా ఉండాలని ఆత్రేయి కోరిక. అందుకోసం ఎలాంటి ఘోరం చేయడానికైనా రెడీ అని ఫీలవుతూ ఉంటుంది. మరోపక్క గుంజన్ (శుభలేఖ సుధాకర్) కి తన వారసత్వంగా రావాల్సిన ఆస్తి దక్కలేదని కృంగిపోతూ ఎలాగైనా దాన్ని దక్కించుకోవాలని పరితపిస్తూ ఉంటాడు. ఇక సీఐ గా పనిచేసే చైతన్యకి ఓ నిధి గురించి వివరాలు లభిస్తాయి. దాన్ని ఏం చేసైనా దక్కించుకోవాలి అనేది అతని కోరిక. మరోపక్క చనిపోయిన భర్తను మళ్ళీ బ్రతికించుకోవాలనే మోహంతో ఉంటుంది లక్ష్మి (సురభి ప్రభావతి). ఇక చివరిగా వ్యాపారవేత్త విప్రనారాయణ పాశ్వాన్ కి (సాయి కుమార్) గర్వం ఎక్కువ. అలాగే తన వారసులు కూడా తనలానే ఐశ్వర్యం అనుభవించాలని పరితపిస్తుంటాడు. వీళ్ళలో ఉన్న కృత్రిమ కోరికలను తీరుస్తానంటూ 'ఇక్కడ మీ కోరికలు తీర్చబడును' అనే థీమ్ తో రంగంలోకి దిగుతాడు ఓ అజ్ఞాత వ్యక్తి(వినోద్ వర్మ). అతనికి సంబంధించిన ఆ యాడ్ ఇన్స్టాగ్రామ్, పేపర్స్, ఫోర్న్బు వంటి వాటి ద్వారా వైరల్ అయ్యి చివరికి ఆ ఆరుగురిని ఆకర్షిస్తుంది. ఫైనల్ గా అతని వద్దకు వచ్చేలా చేస్తుంది. ఈ క్రమంలో ఆ 6 మందికి ఆ అజ్ఞాత వ్యక్తి రకరకాల టాస్కులు ఇస్తాడు. అవి చాలా కఠినంగా ఉంటాయి. ఉదాహరణకి ఆత్రేయి కోరిక తీరాలంటే..ఆమె కొలీగ్ పై యాసిడ్ పోసి ఆమె అందం పోగొట్టాలని చెబుతాడు. మరోపక్క లక్ష్మీకి తన భర్తని పొందాలంటే.. ఓ పబ్లిక్ ప్లేస్ లో బాంబ్ పెట్టి అక్కడి జనాలను చంపాలని చెబుతాడు. మరి అతను చెప్పినట్టు ఆ 6 మంది చేశారా? చివరికి వారి కోరికల్ని తీర్చుకున్నారా?అనే ప్రశ్నలకు సమాధానమే మిగిలిన ఎనిమా అని చెప్పాలి.

**విశ్లేషణ :**

నిజజీవితంలో మనం మన పనులతోనూ, అవసరాలతోనూ, ఆర్థిక ఇబ్బందులతోనూ యుద్ధం చేస్తాం..! అని అంతా అనుకుంటారు. కానీ మనలో 6 రకాల మానసిక సంఘర్షణలు ఉంటాయి. వాటినే అరి షడ్వర్గాలు అంటరాని .. ఓ మంచి లైన్ ని రాసుకున్నాడు దర్శకుడు జయశంకర్. ఎలాంటి ప్రేక్షకుడైనా సరే ఈ లైన్ తో ఇంప్రెస్ అయిపోతారు. అందులో ఎలాంటి డౌట్ లేదు. కానీ దీనికి తగ్గ కథనం సినిమాలో ఉందా? ఆడియన్స్ ని కథలకుండా కూర్చోబెట్టిందా అంటే.. కచ్చితంగా లేదు అనే చెప్పాలి. సినిమా స్టార్టింగ్లో పాత్రల పరిచయం.. వాళ్ళ ఆలోచనా విధానం.. వాటిని దర్శకుడు పరిచయం చేసిన తీరు బాగుంది. తర్వాత నెరేషన్ అంతా ఫ్లాట్ గా మారిపోయింది.

సినిమా ప్రీ క్లైమాక్స్ వరకు ఆ 6 మందిలో ఎటువంటి మార్పు రాదు. కానీ ఇంకో 30 నిమిషాల్లో సినిమా అయిపోతుంది అన్నప్పుడు.. 5 నిమిషాలకు ఒకళ్ళ చొప్పున పరమాత్ములు అయిపోతారు. అయితే వాటిలో వైవా హర్ష, సాయి కుమార్ పాత్రల్లో వచ్చిన మార్పులు ఎమోషనల్ గా కనెక్ట్ అయ్యేలా చేస్తాయి. మిగిలిన పాత్రల్లో వచ్చిన మార్పులు ఆర్టిఫీషియల్ గానే ఉంటాయి. ఆడియన్స్ ఫ్రస్ట్రేషన్ ని కూడా దర్శకుడు ముందుగానే ఊహించాడేమో.. శ్రీనివాసరెడ్డి, చమ్మక్ చంద్ర పాత్రలతో 'ఏంటి ఇలాంటి చిన్న చిన్న వాటికి కూడా మనుషులు మారిపోతారా?' అంటూ ఓ సెటైర్ వేయించాడు.




**నటీనటుల విషయానికి వస్తే..**

అనసూయ పాత్ర కన్విన్సింగ్ గా ఉంది కానీ హడావిడిగా ఎండ్ చేసిన ఫీలింగ్ కలుగుతుంది. సురభి ప్రభావతి, శుభలేఖ సుధాకర్ పాత్రల విషయంలో కూడా అంతే. ఇక సాయి కుమార్ పాత్రకి ఇచ్చిన మెసేజ్ బాగుంది. సాయి కుమార్ కూడా తన పాత్రకి న్యాయం చేశారు. కానీ లుక్స్ మాత్రం తేడా కొట్టాయి. బహుశా కంటిన్యుటీ ఇష్యూస్ అనుకోవాలేమో. వైవా హర్ష పాత్ర బాగుంది.. దానికి పెట్టిన బ్యాక్ స్టోరీ కూడా ఎమోషనల్ అయ్యేలా చేస్తుంది. శ్రీకాంత్ అయ్యంగార్ తన బెస్ట్ ఇచ్చాడు. మిగిలిన నటీనటుల పాత్రలు పెద్దగా ఇంప్రెస్ చేయవు.

ప్లస్ పాయింట్స్ : స్టోరీ లైన్, క్యాస్టింగ్, క్లైమాక్స్ లో వచ్చే ఒకట్రెండు బ్యాక్ స్టోరీస్
మైనస్ పాయింట్స్ : స్క్రీన్ ప్లే, డైరెక్షన్, అనవసరమైన దేవుడి ఎలిమెంట్

**మొత్తంగా** 'అరి' స్టోరీ లైన్ పరంగా ఫుల్ మార్కులు వేయించుకున్నా.. ఆసక్తికర స్క్రీన్ ప్లే లేకపోవడం వల్ల ఓ వృధా ప్రయత్నంగా మిగిలిపోతుంది. నేరుగా ఓటీటీలో కనుక రిలీజ్ చేసి ఉండుంటే.. దీనికి దక్కాల్సిన గౌరవం కొంతైనా దక్కేది.

---

కన్నడ ఇండస్ట్రీలో 2022లో వచ్చిన ఓ అద్భుతం కాంతార మూవీ. కేవలం 14 కోట్ల బడ్జెట్తో వచ్చిన ఆ మూవీ ఏకంగా 400 కోట్లు కలెక్ట్ చేసింది. దానికి ప్రీక్వెల్గా వచ్చిన మూవీనే ఈ కాంతార చాప్టర్ 1. ఇది కూడా రిషబ్ శెట్టి డైరెక్షన్లోనే వచ్చింది. కాంతార ఫస్ట్ పార్ట్ కంటే ఇది సక్సెస్ అయిందా..? కన్నడ ఇండస్ట్రీలో మళ్లీ అంతటి మూవీ వచ్చిందా ? అనేది ఈ రివ్యూలో చూద్దాం%

**కథ :**

2022లో వచ్చిన కాంతార మూవీలో హీరో వాళ్ల తండ్రి ఓ చోట మాయమైయ్యాడు. అతను అక్కడే ఎందుకు మాయమైపోయాడు ? మాయమైపోయిన వాడి కథ ఏంటి ? అనేదే ఈ కాంతార చాప్టర్ 1లో రిషబ్ శెట్టి చూపించాడు. సినిమాలో మూడు తెగలు ఉంటాయి. ఈ మూడు తెగలకు పింజర్ల దేవుడు కావాలని అనుకుంటారు. కాంతార తెగ వాళ్లు ఆ దేవుడిని కాపాడుతూ ఉంటారు. ఆ దేవుడికి కాపారి బర్మె (రిషబ్ శెట్టి). ఇంకో తెగ వాళ్లు బంగ్రా. వీరికి రాజు విజయేంద్ర (జయరాం). యువరాజు కులశేఖర్ (గుల్షన్ దేవయ్య). యువరాణి కనకవతి (రుక్మిణి వసంత్). ఈ బంగ్రా వాళ్లకు శివపూతోటకు రావాలని, అక్కడ ఉంటే సుగంధ ద్రవ్యాలను దోచుకోవాలని చూస్తారు. మరో తెగ వాళ్లు కడపటి దిక్కు వాళ్లు%ొ% కాంతార వాళ్ల దగ్గర ఉన్న పింజర్ల దేవుడిని మంత్రతంత్రాలతో బంధించాలని అనుకుంటారు. మెత్తంగా వీళ్ల నుంచి బర్మె.. పింజర్ల దేవుడిని కాపాడమే స్టోరీ. ఆ.. క్రమంలో వచ్చే ఇబ్బందులు. వారిని నుంచి ఎలా కాపాడాడు%ొ% శివుడు ఎందుకు వచ్చాడు అనేది మిగితా కథ.

**విశ్లేషణ :**

కాంతార మూవీని ఎలాంటి అంచనాలు లేకుండా చూశారు. అందుకే ఆ సినిమా అందరికీ నచ్చిందని చెప్పొచ్చు. కానీ, ఇప్పుడు కాంతార హిట్ అయ్యాక దానికి ప్రీక్వెల్గా వస్తున్న కాంతార చాప్టర్ 1 పై హై ఎక్స్పెక్టేషన్స్ ఉన్నాయి. దాన్ని అందుకోవడం అంటే డైరెక్టర్ / హీరో రిషబ్ శెట్టికి పెద్ద సవాల్. అయితే, ఆ అంచనాలు అందుకున్నాడా%ొ% కాంతార మూవీ కంటే, ఈ కాంతార చాప్టర్ 1కి మంచి అవుట్ పుట్ ఇచ్చాడా..




అంటే ఎలాంటి డౌట్స్ లేకుండా, వందకు వంద శాతం ఇచ్చాడు అనే ఆన్సర్ వస్తుంది. కాంతార మూవీలో చివరి 30 నిమిషాలు మాత్రమే ఆడియన్స్కు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. కానీ, కాంతార చాప్టర్ 1 లో మాత్రం సెకండాఫ్ మొత్తం ఆడియన్స్కు హై ఇచ్చే మూమెంట్స్ ఉంటాయి. అయితే, రిషబ్ వాటిపైనే ఎక్కువ ఫోకస్ పెట్టాడేమో%ొ% అందుకే అవి కొన్ని చోట్ల ఓవర్ డోస్ కూడా అయ్యాయి. క్లైమాక్స్ అదిరిపోయేలా ఉన్నా.. చూసే ఆడియన్ గందరగోళానికి గురి అవుతాడు. అసలు ఎవరు వస్తున్నారు? ఎందుకు వస్తున్నారు? ఎక్కడ నుంచి వస్తున్నారు? ఎక్కడకి పోతున్నారు? అనే క్వశ్చన్స్ వస్తాయి. అలా వచ్చినా%ొ% ఆ మూమెంట్స్ను కొంత మేరకు ఎంజాయ్ అయితే చేస్తాడు.రివ్యూ చెప్పడం చెప్పడమే సెకండాఫ్ గురించి చెబుతున్నా అని అనుకున్నారా%ొ%? అవును సినిమాలో సెకండాఫ్ గురించే మాట్లాడుకుంటారు అందరూ. ఫస్టాఫ్ మొత్తం పాత్రలు.. తెగలను పరిచయం చేయడానికే తీసుకున్నాడు. నార్మల్ గా అయితే, దానికి అంత టైం అక్కర్లేదు. అందుకే, ఫస్టాఫ్ గురించి ఎవరూ ఎక్కువ మాట్లాడుకోరు. అయితే, ఇంటర్వెల్ సీక్వెల్ అయితే బాగా తీశాడు. నిజానికి సినిమా అక్కడ నుంచే స్టార్ట్ అవుతుంది. కాంతార సినిమా క్లైమాక్స్ మరోసారి ఈ కాంతార చాప్టర్ 1 మూవీ ఇంటర్వెల్లో చూస్తారు.

ఎప్పటిలానే, పాత్రల పేర్లు, ఆ తెగల పేర్లు తెలుగు ఆడియన్స్ను కన్ఫ్యూజ్ చేస్తాయి. తెలుగులో డబ్ చేసే టైంలో ఆ.. జాగ్రత్తలను స్టోరీకి ఎఫెక్ట్ కాకుండా ప్లాన్ చేసుకోవాల్సింది. సినిమాలో కొన్ని ట్విస్ట్ లు ఉన్నాయి. అందులో ఒక ట్విస్ట్ ను చూస్తే మొన్నా ఆ మధ్య ఓ కొత్త డైరెక్టర్ తీసిన ఓ హర్రర్ మూవీ గుర్తుస్తోంది. ఆ ఒక్క సినిమానే కాదు.. మరి కొన్ని సినిమాలు కూడా గుర్తొస్తాయి ఈ కాంతార చాప్టర్ 1 సినిమా చూసినప్పుడు. అయితే, అవి సినిమా చెడిపోవడానికి పెద్దగా ఎఫెక్ట్ అంతే చూపవు. ఈ సినిమా తెలుగు వాళ్ల కంటే కన్నడ వాళ్లకు చాలా బాగా నచ్చుతుంది. అక్కడ కమర్షియల్ గా బ్లాక్ బస్టర్ అవ్వొచ్చు.

రిషబ్ శెట్టి డైరెక్టర్ గా తన ప్రతిభ చూపించాడు. ఇక యాక్టర్ గా అయితే, నెక్స్ లెవెల్. ఇంత కంటే పెద్ద వర్డ్ వాడలేం. హీరోయిన్ రుక్మిణి వసంత్.. ఈ సినిమాలో అయితే 80 శాతం ఫర్ఫామెన్స్ కాదు%ొ% 180 శాతం ఇచ్చిందని చెప్పొచ్చు. గ్లామర్%ొ% యువరాణిగా.. ఓ ట్విస్ట్ ఉంటుంది.. అక్కడ కూడా రుక్మిణి వసంత్ యాక్టింగ్ టూ.. గుడ్. అందరినీ మరిచిపోయేలా చేసింది ఆవిడ. జయరాం యాక్టింగ్ క్లైమాక్స్ లో బాగుంది.

***టెక్నికల్ గురించి మాట్లాడుకుంటే***

%కెమెరా, మ్యూజిక్. ఈ రెండు సినిమాకు ప్రాణం పోశాయి. అడవిని సినిమాటోగ్రాఫర్ వాడుకున్న విదానానికి ఫిదా అవ్వాల్సిందే. మ్యూజిక్%ొ% సరైన టైంలో సరిగ్గా వాయించాడు. నిర్మాణ విలువలు%ొ% ఎక్కడా తగ్గలేదు హాంబోలే వాళ్లు. ఎడిటింగ్.. ఫస్టాఫ్లో చాలా వర్క్ చేయాల్సింది.

ప్లస్ పాయింట్స్ : రిషబ్ శెట్టి నటన, డైరెక్షన్, కథ, సెకండాఫ్, మ్యూజిక్, క్లైమాక్స్
మైనస్ పాయింట్స్ : ఫస్టాఫ్, క్లైమాక్స్ లో గందరగోళం

**మొత్తంగా** కన్నడలో కమర్షియల్ ఘనం.. తెలుగులో ఒకే ఒకే

---

పలాస 1978', నరకాసుర', ఆపరేషన్ రావణ్ తో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన హీరో 'రక్షిత్ అట్లూరి'. ఈ రోజు 'కోమలిప్రసాద్' తో కలిసి 'శశివదనే' అనే యాక్షన్ డ్రామా రొమాంటిక్ మూవీతో థియేటర్స్ లో అడుగుపెట్టాడు. మరి మూవీ ఎలా ఉందో చూద్దాం.

**కథ**

డిగ్రీ చదివిన రాఘవ(రక్షిత్ అట్లూరి) కి తన తండ్రి (శ్రీమాన్) అంటే పంచ ప్రాణాలు. చిన్నప్పుడే తల్లి చనిపోవడంతో రాఘవని తండ్రి ఎంతో గారాబంగా పెంచుతాడు. రాఘవ తొలి చూపులోనే తన పక్క ఊరుకి చెందిన పెద్దింటి అమ్మాయి శశి(కోమలి ప్రసాద్) ని ప్రేమిస్తాడు. రాఘవ ప్రేమలో నిజాయితీని గమనించిన శశి కూడా రాఘవని ప్రేమిస్తుంది. శశి చిన్నప్పుడే అమ్మ నాన్న చనిపోతే అమ్మమ్మ రక్షణలో ఉంటు ఉంటుంది. శశి బావ (ప్రిన్స్ దీపక్) ఒక తిరుగుబోతు. నచ్చిన అమ్మాయిని శారీరకంగా అనుభవిస్తుంటాడు. శశి ని పెళ్లి చేసుకోవాలనేది తన లక్ష్యం. పోలీసులు ఒక హత్యా నేరం కింద రాఘవ ని అరెస్ట్ చేస్తారు. దీంతో రాఘవ పద్నాలుగు సంవత్సరాలు జైల్లో ఉండి వస్తాడు. రాఘవ ని పోలీసులు హత్యా నేరం కింద ఎందుకు అరెస్ట్ చేసారు? అసలు నిజంగానే హత్య చేశాడా? రాఘవ జైల్లో ఉన్నప్పుడు శశి పరిస్థితి ఏంటి? తన బావ విషయంలో ఏం చేసింది? అసలు రాఘవ జైల్లో ఉన్న పద్నాలుగు సంవత్సరాలు శశి ఎక్కడ ఉంది? శశి బావ క్యారక్టర్ చివరకి ఎలా ముగిసింది? రాఘవ, శశి ఒక్కటయ్యారా లేదా? ఒక వేళ ఒక్కటి అవ్వకపోతే ఆ ఇద్దరి క్యారక్టర్ లు ఏ విధంగా ముగిసాయి అనేదే 'శశివదనే' కథ

ఎనాలసిస్

ఇలాంటి కథలు సిల్వర్ స్క్రీన్ కి కొత్త కాదు. అసలు మేకర్స్ ఎలాంటి ధైర్యంతో ఈ కథని తెరకెక్కించారో అనే డౌట్ కూడా వస్తుంటుంది. పోనీ కథ పాతదే అయినా రివర్స్ స్క్రీన్ ప్లే తో మెప్పించే ప్రయత్నం అయినా చెయ్యవచ్చు. రివర్స్ స్క్రీన్ పై అంటే ఈ కథ క్లైమాక్స్ లో ఏదైతే చెప్పారో, ఆ పాయింట్ ని రాఘవ, శశి పాయింట్ ఆఫ్ లో ఒకే సారి ఓపెన్ చేసి చెప్పవచ్చు. దాంతో లవ్, యాక్షన్ కి సంబంధించిన సీన్స్ ఒకేసారి స్క్రీన్ పై రన్ అవుతు మెస్మరైజ్ చేస్తుండేవి. తద్వారా మూవీకి సరికొత్త లుక్ వచ్చి ఉండేది. అలా కాకుండా ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ వచ్చే వరకు ఫ్లాట్ గా సాగింది.




సినిమా ప్రారంభం జైలు నుంచి రాఘవ విడుదల అయినా, ప్రేమ కోసం జైలు పాలయ్యాడనే విషయం అర్థమైపోతుంది. ఫస్ట్ హాఫ్ స్టార్ట్ అయిన మొదటి ఐదు నిమిషాలకే సినిమా స్వరూపం మొత్తం కూడా ముందుగానే తెలిసిపోతుంది. కథనాలు కూడా అందుకు తగ్గట్టే వస్తుంటాయి. రాఘవ, శశి మధ్య లవ్ సీన్స్ కి అంత లాగ్ అక్కర్లేదు. పైగా ఎక్కువ క్యారక్టర్ లు లేకుండా రాఘవ, శశి, శశి బావ, రాఘవ తండ్రి, ఫ్రెండ్ మధ్యనే నడిపారు. దీంతో కథనాల్లో పస లేకుండా పోయింది. కాకపోతే నటీనటుల పెర్ ఫార్మెన్స్, ఫొటోగ్రఫీ బాగుండటం వలన విసుగుని తెప్పించలేదు. రాఘ వ, అతని తండ్రి మధ్య వచ్చిన సన్నివేశాలు బాగున్నాయి. ముఖ్యంగా ఆడవాళ్ళు మగ వాడి ప్రేమలో ఏం కోరుకుంటారో రాఘవతో తండ్రి చెప్పిన సన్నివేశంబాగుంది. అలాగే ఈ కథలో కావాల్సినంత యాక్షన్ ని జోడించవచ్చు. మేకర్స్ ఆ దిశగా ఎందుకు ఆలోచించలేదో అర్థం కాదు. ఇంటర్వెల్ ట్విస్ట్ పెద్దగా పేలలేదు. టోటల్ గా ఫస్ట్ హాఫ్ మొత్తం శశి ప్రేమ కోసం రాఘవ తిరుగుతున్నట్టయింది. సెకండ్ హాఫ్ లో కూడా ఆ ఇద్దరు ఒకరికొకరు ఇష్టపడే సన్నివేసాలు మాత్రమే ఎక్కువగా వచ్చాయి. అనవసరమైన సీన్స్ కూడా ఎన్నో.శశి బావ ని క్యారక్టర్ పరంగా ఎక్కువగా ఉపయోగించుకోలేదు. యాక్షన్ సీక్వెన్స్ కూడా అసలు బాగోలేదు. సినిమాని ముగించే క్రమంలో కథనాల పరంగా ఎన్నో తప్పులు జరిగాయి. కాకపోతే ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ బాగుంది.

**నటీనటులు సాంకేతిక నిపుణుల పని తీరు**

రాఘవ గా రక్షిత్ అట్లూరి ఎంతో ఎనర్జీతో చేసాడు. లవ్, సెంటిమెంట్, యాక్షన్ సన్నివేశాల్లో తనకి తిరుగులేదని మరో సారి నిరూపించడంతో పాటు, కథనంలో మంచి పట్టు లేకపోయినా తన పెర్ ఫార్మెన్సు తో చివరి వరకు కూర్చోపెట్టగలిగాడు. శశిగా కోమలిప్రసాద్ పర్ఫెక్ట్ గా సెట్ అయ్యింది. తన అందంతో క్యారక్టర్ కి నూటికి నూరుపాళ్ళు న్యాయం చేసింది. మరిన్ని అవకాశాలు వస్తే మరో బడా హీరోయిన్ గా చెలామణి అయ్యే ఛాన్స్ ఉంది. ఇక రాఘవ తండ్రిగా చేసిన తమిళ నటుడు శ్రీమాన్ ఒక రేంజ్ లో పెర్ఫార్మ్ ని ప్రదర్శించాడు. తెలుగు ఇండస్ట్రీకి ఇంకో ఫాదర్ క్యారక్టర్ దొరికినట్టే. నెగిటివ్ రోల్ లో చేసిన ప్రిన్స్ దీపక్ నటనలో పెద్దగా మెరుపులు లేవు. రాఘవ ఫ్రెండ్ క్యారక్టర్ లో గుర్తింపు ఉన్న కామెడీ నటుడ్ని ఎంపిక చేసుకోవాల్సింది. ఇక మిగతా ఆర్టిస్టుల గురించి పెద్దగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. రచయిత, దర్శకుడు సాయిమోహన్ విషయానికి వస్తే దర్శకుడుగా పర్వాలేదు అనుకున్నా, రచయితగా మాత్రం ఏ స్థాయిలో కూడా మెప్పించలేకపోయాడు. డైలాగులు ప్రారంభంలో బాగున్నా, ఆ తర్వాత జరుగుతున్న సీన్ కి సింక్ కాలేదు స్క్రీన్ ప్లే పరంగా కూడా చాలా లోపాలు ఉన్నాయి. సాంగ్స్ అండ్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, ఫొటోగ్రఫీ మాత్రం ఎక్స్ లెంట్. నిర్మాణ విలువలు కూడా నార్మల్ గానే ఉన్నాయి. కోనసీమ పల్లెల్లో ఉండే వాతావరణాన్ని, గోదావరి అందాలని మాత్రం బాగా ఉపయోగించుకున్నారు. సినిమా మొత్తం కూడా అక్కడే తెరకెక్కించారు.

**ఫైనల్ గా**

చెప్పాలంటే సిల్వర్ స్క్రీన్ పై ఇలాంటి ప్రేమ కథలు చాలానే వచ్చాయి. కథనంలో కూడా ఎన్నో లోపాలు ఉన్నాయి. రక్షిత్, కోమలిప్రసాద్ పెర్ఫార్మెన్స్, క్లైమాక్స్ బాగున్నాయి.

12.10.2025 నుంచి 18.10.2025 వరకు
ఆదివారం అనుబంధం
సూర్య
www.suryaa.com
12.10.2025



# ద్వాదశరాశి ఫలములు (వార ఫలాలు)

(గమనిక: గోచార రీత్యా చెప్పున్న రాశి ఫలితాలు జనరల్ వి, వ్యక్తిగతంగా ఉద్దేశించి చెబుతున్నవి కావు, వ్యక్తిగత జన్మజాతకంలో అనగా వ్యక్తి జన్మ కుండలి (జన్మించిన సమయం, తేదీ, ప్రదేశం ఆధారంగా నిర్మించేది) ప్రకారం నడిచే దశలు అంతర్దశలు ప్రధానంగా చూసుకుంటూ ఆ దశ అంతర్దశలకు సంబంధించిన దానికి తగిన పరిహారాలు పాటించుకుంటూ, దానితో పాటు ఈ గోచార ఫలితాలను చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు).



## మేషరాశి

అశ్విని 1,2,3,4 పాదములు - భరణి 1,2,3,4 పాదములు
కృతిక 1వ పాదము

వారం ప్రారంభంలో చతుర్ధాధిపతి అయిన చంద్రుడు తృతీయంలో నవమ,వ్య యాధిపతి అయిన గురుడుతో యుతి, సజ్జన వ్యక్తుల సహకారం ఆనందాన్ని స్తుంది, ఆధ్యాత్మిక కార్యక్రమముల మీద ఆసక్తి పెరుగుతుంది. క్షేత్ర సందర్శనకై దూర ప్రయాణములకు, విద్యాపరంగా ఉన్నత విద్య కొరకు విదేశాలకు ప్రయత్నములు అధికం. నూతన స్నేహ సంబంధాల విషయంలో భావోద్వేగాలకు లోనవుతారు. భాగస్వామ్య వ్యవహారాల్లోనూ, వ్యాపార సంబంధాల్లోనూ ఘర్షణలకు దూరంగా ఉండాలి. వారం మధ్యలో కుటుంబ వాతావరణం అనుకూలంగా ఉంటుంది మానసిక ప్రశాంతత పొందుతారు కుటుంబ సభ్యుల సహకారంతో అనుకొన్న పనులు సాధిస్తారు, వృత్తి పరంగా అభివృద్ధి కొరకు చేసే ప్రయత్నాలు కొంతవరకు అనుకూలంగా ఉంటాయి. వారం చివరలో ఉపాసన విషయంలో ఆటంకాలు అధిగమించాలి. తెలియని హృదయాందోళన, అనవసర ఆలోచనలు



## వృషభరాశి

కృతిక 2,3,4 పాదములు - రోహిణి 1,2,3,4 పాదములు
మృగశిర 1,2 పాదములు

వారం ప్రారంభంలో తృతీయ ధిపతి, అష్టమ లాభాధిపతి ద్వితీయంలో కలయిక, కమ్యూనికేషన్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, ఆకస్మిక ధన వ్యయ సూచన, నిర్ణయ సామర్థ్యం పెంచుకొనడానికి కృషి చేస్తారు. శారీరక శ్రద్ధ, రోగ నిరోధక శక్తిని చూసుకుంటూ ముందుకు పెడతారు. నిత్య జీవన దినచర్యలోనూతన మార్పులు చేపడుతారు. వాకింగ్ యోగా లేదా జిమ్ మొదలైన వాటి మీద ఆసక్తి పెంచుకుంటారు. పూర్వపు రుణములు తీర్చడానికి ప్రయత్నం చేస్తారు. ఇబ్బంది పెట్టే శత్రువుల విషయంలో అలాంటి అవకాశం ఇవ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వారం మధ్యలో స్నేహ సంబంధాలు అనుకూలంగా ఉంటాయి మిత్రుల సహకారం బాగుంటుంది. ప్రయాణాలు చేస్తారు. పడిన శ్రమకి తగిన ప్రతిఫలం లభిస్తుంది. కమ్యూనికేషన్ ని పెంపొందించుకుంటారు. గృహ వాతావరణంలో కొంత సౌకర్యంల



## మిధునరాశి

మృగశిర 3,4 పాదములు - ఆరుద్ర 1,2,3,4 పాదములు
పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో రాశిలో ద్వితీయాధిపతి, సప్తమ రాజ్యాధిపతి యుతి, ఆర్థిక, కుటుంబ విషయాలలో మాట విలువ గౌరవం పెరుగుతుంది, వృత్తిపరమైన విషయాలలో అధిక శ్రమతో అనుకున్న కార్యక్రమాలు చేయడానికి శ్రద్ధగా ముందుకు వెళతారు. పడిన శ్రమకి తగిన గౌరవం గుర్తింపు లభిస్తాయి. వ్యాపార, భాగస్వామ్య వ్యవహారాలలో ఆర్థిక ఒడిదుడుకులను అధిగమిస్తారు. జీవిత భాగస్వామివృత్తి పరంగా అభివృద్ధి కొరకు ప్రయత్నాలు చేస్తారు. అయినప్పటికీ సంతానపరమైన విషయాలలో, నూతన పెట్టుబడులలో, కొన్ని సమయాలలో సమయస్ఫూర్తి లాజికల్ థింకింగ్ తగ్గటానికి అవకాశం ఉన్న రీత్యా ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులు విద్యాపరమైన విషయాలు మీద శ్రద్ధ వహించాలి. ప్రియమైన వ్యక్తులతో అభిప్రాయ భేదాలకు దూరంగా ఉండాలి. వారం చివరిలో ఇతర సహకారం తీసుకోవడానికి ఇష్టపడరు.



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము - పుష్యమి 1,2,3,4 పాదములు
ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ద్వాదశ స్థానంలో రాశి అధిపతి, షష్ఠ భాగ్యాధిపతి యుతి, ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ అవసరం, మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలి. బంధుమిత్రులతో వైరములకు దూరంగా ఉండాలి. దైవ కార్యక్రమముల మీద మనసు ప్రభావితం అవుతుంది. చారిటబుల్ ట్రస్టులు మొదలైన వాటిని సందర్శిస్తారు. డొనేషన్లు ఇస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు, దేవాలయ సందర్శన కొంత ప్రశాంతతనిస్తాయి. వృత్తిపరమైన విషయాలలో కొన్ని నిర్ణయాలు తీసుకుంటారు. సంతానముతో, ముఖ్యముగా ప్రియమైన వ్యక్తుల ప్రవర్తనతో అధిక భావోద్వేగాలకు గురి అవుతారు. రావలసిన, పూర్వపు పెట్టు బడుల స్థిర చరాస్తుల గురించి చర్చలు. వాహన విషయాలు గృహ విషయాలు కొంత అసంతృప్తినిస్తాయి. ముఖ్యంగా తల్లి ఆరోగ్యముపై శ్రద్ధ తీసుకుంటారు. వారం మధ్యలో మానసిక ప్రశాంతత



## సింహరాశి

మఖ 1,2,3,4 పాదములు - పుబ్బ 1,2,3,4 పాదములు
ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలో లాభ స్థానంలో వ్యయాధిపతి, పంచమ అష్టమాధిపతి యుతి. లాభాధిపతి తృతీయంలో కుజునితో యుతి. సంతానం యొక్క అభివృద్ధి కొరకు, మరి ఆరోగ్య శ్రద్ధ కొరకు, పెట్టుబడుల కొరకు ధనాన్ని ఖర్చు చేస్తారు. సంఘంలో గుర్తింపు పలుకుబడి గౌరవం కోసం, ప్రయాణాలరీత్య, సోదర వర్గంతో సమావేశాలు చర్చలు, ఆత్మీయ వ్యక్తుల కొరకు వారికి సహకరించుట కొరకు ఆకస్మిక ధన వ్యయం. కమ్యూనికేషన్ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, నూతన పరిచయాలు, సోషల్ మీడియా, ఇంటర్నెట్, ఆన్లైన్ మార్కెటింగ్ విషయాలలో కొత్త వ్యక్తుల్ని నమ్మినప్పుడు ఆచితూచి వ్యవహరించాలి. వారం మధ్యలో ఆరోగ్య మీద శ్రద్ధ తీసుకుంటారు. పాల్గొంటారు. శ్రమ బడలిక అధికంగా ఉంటుంది. తెలియని మానసిక ఒంటరితనం, ఆలోచనలు చికాకులు కలిగిస్తుంది. వారం చివరిలో వ్యక్తిగత శ్రద్ధ, నూతన ఉత్సాహం దిశగా కొంతవరకు కృషి చేస్తారు



## కన్యారాశి

ఉత్తర 2,3,4 పాదములు - హస్త 1,2,3,4 పాదములు
చిత్త 1,2 పాదములు

వార ప్రారంభంలో లాభాధిపతి, చతుర్ధ సప్తమాధిపతి రాజ్య స్థానంలో యుతి. రాజ్యాధిపతి ద్వితీయంలో కుజునితో, ఫలితాంశములను గమనించగా భాగస్వామ్య వ్యవహారాల్లోనూ, కుటుంబ,గృహ విషయాలలోనూ ముఖ్యంగా వృత్తిపరమైన అంశాలలోనూ అధిక శ్రద్ధ చూపిస్తారు. అది కొంతవరకుఆశించినంత మేరకు లాభదాయకంగా ఉండే అవకాశం ఉంది. తల్లి ఆరోగ్యం అనుకూలంగా ఉంటుంది. సమయస్ఫూర్తిగా వ్యవహరించి కుటుంబ వ్యవహారాల్లో ఆర్థిక విషయాలలో కొన్ని మార్పులు చేసుకుంటారు. కానీ తోబుట్టువులతో, వారసత్వ ఆస్తులు విషయంలోనూ ఘర్షణలకు దూరంగా ఉండాలి. డ్రైవింగ్ చేసేవారి తగిన శ్రద్ధగా ముందుకు వెళ్లాలి. మాట్లాడే మాటల వల్ల ఆత్మీయులతో సంబంధాలు అధిక ఉద్వేగాలను అధిగమించాలి. వారం మధ్యలో ఆర్థిక విషయాలు అనుకూలంగా, ఎదురుచూసిన వర్తమానాలు అందుకుంటారు.



## తులారాశి

చిత్త 3,4 పాదములు - స్వాతి 1,2,3,4 పాదములు
విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో భాగ్యస్థానంలో రాజ్యాధిపతి, తృతీయ షష్ఠాధిపతి యుతి. భాగ్యాధిపతి రాశిలో కుజునితో యుతి. వృత్తిపరమైన విషయాల్లో అధిక శ్రమ, కొలీగ్స్‌తో అభిప్రాయ బేధాలు రాకుండా కమ్యూనికేషన్ విషయంలో ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. గాసిప్స్ కి దూరంగా ఉండటం మేలు. దగ్గర నుంచి ఆశించిన స్థాయిలో సహకారం తగ్గుతుంది. అయినప్పటికీ సజ్జన వ్యక్తుల సహాయంతో కొంత ముందుకు వెళతారు. పెద్దల ఆశీస్సులు, సామాజిక సేవ, ఆధ్యాత్మిక ఆలోచనలు, కొంతవరకు అనుకూలంగా ఉంటాయి. వ్యాపార వ్యవహారాల్లోనూ, జీవిత భాగస్వామితోనూ అనుకూలతలో మిశ్రమ ఫలితాలు. అధిక ఉద్వేగాలను నియంత్రించుకోవాలి. వారం మధ్యలో వృత్తి సంబంధ విషయాలలో అధిక శ్రమ విజయం. వ్యక్తులు ప్రశంసిస్తారు. వారం చివరిలో లాభాలను ఉపయోగించుకునే విషయంలో అనవసర వైరాగ్య భావనలను అధిగమించాలి,



## వృశ్చిక రాశి

విశాఖ 4వ పాదము - అనురాధ 1,2,3,4 పాదములు
జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారంప్రారంభంలో భాగ్యస్థానంలో రాజ్యాధిపతి, తృతీయ షష్ఠాధిపతి యుతి. భాగ్యాధిపతి రాశిలో కుజునితో యుతి. వృత్తిపరమైన విషయాల్లో అధిక శ్రమ, కొలీగ్స్ తో అభిప్రాయ బేధాలు రాకుండా కమ్యూనికేషన్ విషయంలో ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. గాసిప్స్ కి దూరంగా ఉండటం మేలు. దగ్గర నుంచి ఆశించిన స్థాయిలో సహకారం తగ్గుతుంది. అయినప్పటికీ సజ్జన వ్యక్తుల సహాయంతో కొంత ముందుకు వెళతారు. పెద్దల ఆశీస్సులు, సామాజిక సేవ, ఆధ్యాత్మిక ఆలోచనలు, కొంతవరకు అనుకూలంగా ఉంటాయి. వ్యాపార వ్యవహారాల్లోనూ, జీవిత భాగస్వామితోనూ అనుకూలతలో మిశ్రమ ఫలితాలు. అధిక ఉద్వేగాలను నియంత్రించుకోవాలి. వారం మధ్యలో వృత్తి సంబంధ విషయాలలో అధిక శ్రమ విజయం. వ్యక్తులు ప్రశంసిస్తారు. వారం చివరిలో లాభాలను అనవసర వైరాగ్య భావనలను అధిగమించాలి,



## ధనస్సు రాశి

మూలా 1,2,3,4 పాదములు -
పూర్వాషాడ 1,2,3,4 పాదములు - ఉత్తరాషాడ 1వ పాదము

వారం ప్రారంభంలో అష్టమాధిపతి, లగ్న చతుర్ధాధిపతి సప్తమ స్థానంలో యుతి. సప్తమాధిపతి లాభ స్థానంలో కుజుని తో యుతి. ఫలితంసములను గమనించగా జీవిత భాగస్వామి యొక్క ఆరోగ్య విషయంలో తగిన శ్రద్ధ తీసుకుంటారు. మీ ఆలోచనలు వారి ఆలోచనలు సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్లినట్లయితే అభిప్రాయ బేధాలకు దూరంగా ఉంటారు. అనవసరమైన ఖర్చులను ముఖ్యంగా అవసరం లేని వస్తువులకు కొనుగోలు కొరకు నియంత్రించుకోవాలి. వ్యాపార పరంగా కొంతవరకు ఆదాయం అనుకూలంగా ఉంటుంది, సంతానము జీవిత భాగస్వామితో కలిపి చక్కని సమయాన్ని గడుపుతారు. వారం మధ్యలో ఇష్టమైన వ్యక్తుల కొరకు చేసే ఖర్చులు అధికంగా ఉంటాయి. వారం చివరిలో దూర ప్రయాణాల మీద ఆసక్తి తగ్గుతుంది. కుటుంబంలోని పెద్దల ఆరోగ్య మీద శ్రద్ధ తీసుకుంటారు. ఉన్నత స్థాయి వ్యక్తులను, ఆధ్యాత్మిక వ్యక్తులను కలుస్తారు.



## మకరరాశి

ఉత్తరాషాడ 2,3,4 పాదములు - శ్రవణం 1,2,3,4 పాదములు
ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో సప్తమాధిపతి, తృతీయ ంవ్యయాధిపతి షష్ఠ స్థానంలో యుతి, షష్ఠాధిపతి కుజునితో రాజ్యంలో యుతి, ఫలితాంశములు గమనించగా జీవిత భాగస్వామి, అన్నదమ్ములు మొదలైనవారి కొరకు ఖర్చులు, విదేశాల కొరకు దూర ప్రయాణాలు, శత్రువుల మీద విజయం సాధించడానికి నైపుణ్యాలు పెంచుకుంటారు, భాగస్వామి ఆరోగ్య విషయంలో అధిక శ్రద్ధ, వ్యాపార అంశాలలో వేరే ప్రదేశాలలో విస్తరించడానికి కీలక నిర్ణయాలు, బంధుమిత్రుల సహకారం, లాజికల్ థింకింగ్ పెరుగుతుంది. సమయస్ఫూర్తిగా వ్యవహరించి వృత్తిపరంగా , అధిక శ్రమతో అభివృద్ధి చెందుతారు. వారం మధ్యలో జీవిత భాగస్వామితో అనుకూలం, వ్యాపారం మార్పులు. వారం చివరిలో ఆరోగ్యం గురించి తగిన శ్రద్ధ తీసుకోవాలి సమయానికి ఆహార స్వీకరణ అవసరం. దీర్ఘకాలిక అనారోగ్యాలను నిర్లక్ష్యం చేయరాదు.



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు - శతభిషం 1,2,3,4 పాదములు
పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో షష్ఠాధిపతి, ద్వితీయ లాభాధిపతి పంచమ స్థానంలో యుతి. పంచమాధిపతి కుజునితో కలిసి నవమ స్థానంలో యుతి. ఫలితాంశములు గమనించగా ఆర్థిక విషయాలలోనూ, సంతాన అభివృద్ధి ఆరోగ్య విషయాలలోనూ, విద్యార్థులు పోటీకి సంబంధించిన అంశాలలోనూ అధిక శ్రద్ధ చూపిస్తారు. పాత రుణములు కొంతవరకు తీరుస్తారు. మాటల వల్ల అపార్థములు రాకుండా గౌరవాన్ని ఇచ్చి గౌరవాన్ని పెంపొందించుకోవాలి. కొత్త ఆలోచనలు, మీ వృత్తిలో అభివృద్ధి కొరకు చేసే ప్రయత్నాలు. ముఖ్యంగా ఆర్థిక విషయాలలో తల్లి తరపు బంధు వర్గంతో అభిప్రాయ బేధాలకు దూరంగా ఉండాలి. వారం మధ్యలో విద్యార్థులు అధిక శ్రమతో, పోటీలలో నెగ్గి అనుకున్న ఫలితాలు సాధిస్తారు. నైపుణ్యాలు పెంచుకుంటారు. కృషి శీలత పెరుగుతుంది. వారం చివరిలో ఆత్మీయ వ్యక్తులతో అనవసర అపార్థాలు కలక్కుండా అందించాలి.



## మీన రాశి

పూర్వాభాద్ర 4వ పాదము -
ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు - రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో పంచమాధిపతి, లగ్న రాజ్యాధిపతిచతుర్థ స్థానంలో యుతి, చతుర్ధాధిపతి, కుజునితో అష్టమంలో యుతి. ఫలితాంశములు గమనించగా గృహ వాతావరణంలో కుటుంబ సభ్యులతో ఘర్షణలు ఆత్మ విశ్వాసం తగ్గిస్తాయి. స్వస్థల సందర్శన కొరకు ప్రయత్నాలు చేస్తారు. ఆర్థిక విషయాలు అనుకూలంగా ఉన్నప్పటికీ ఆకస్మిక ఖర్చులు, పెద్దల ఆరోగ్యం అసంతృప్తిని ఇస్తుంది. మీ పాత అనారోగ్యాల విషయంలో తగిన శ్రద్ధ అవసరం. డ్రైవింగ్ చేసే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తండ్రి, పెద్దలతో వా దోపవాదాలు నివారించాలి. వారం మధ్యలో ప్రశాంతంగా నిర్ణయాలు తీసుకుంటారు. ఆలోచనలను అనుకూలంగా ముందుకు సాగుతాయి. ఉపాసనబలం పెంచుకుంటారు. రైటింగ్ స్కిల్స్ అనుకూలంగా ఉంటాయి. విందు వినోదాల్లో పాల్గొంటారు. వారం చివరిలో శ్రమతో అనుకున్న పనులు సాధించడానికి అధిక కృషితో ముందుకు వెళతారు.

నిర్వాహణ : స్వర్ణ కంకణ సన్మానిత, జ్యోతిష చూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా. ఈడ్పుగంటి పద్మజారాణి
9849252852 - 7506976164 - padma.suryapaper@gmail.com





రాశిఖన్నా